జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :294 | పేజీలు 8 | వెల : 5 | గురువారం 03 జూలై 2025



జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్లాక్ & వైట్ పేజి |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.




2 లో

## హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ధి

ప్రతి విద్యార్థి ఇంటర్ పూర్తి చేయగలగాలి డ్రాపవుట్స్‌కు గల కారణాలను పరిశీలించండి చాకలి ఐలమ్మ వర్సిటీ నిర్మాణ టెండర్లు త్వరగా ఖరారు విద్యాశ్శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నాం

కార్పొరేట్ ఆస్పత్రులతో పోటీగా ప్రభుత్వాసుపత్రులు

బంజారాహిల్స్‌లో ఎఐజి ఆస్పత్రిని ప్రారంభించిన సిఎం

నాగేశ్వర్ వైద్య సేవలను అభినందించిన రేవంత్



విద్యా కమిషన్, ఆ విభాగంలో పని చేసే ఎన్జీవోలు, పౌర సమాజం సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ విద్య మెరుగుకు అన్ని దశల్లో చర్చించి శాసనసభలోనూ చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిపెట్టాలన్నారు.

హైదరాబాద్: పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పదో తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందని ఇంటర్మీడియట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. విద్యా శాఖపై కమాండ్ కంట్రోల్‌లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనందున.. ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటుందని.. అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు సీఎంకు తెలియజేశారు. ఇంటర్మీడియట్ వేరుగా.. 12వ తరగతి వరకు పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు.



## పంపుసెట్లకు ఉచితంగా సౌర విద్యుత్

ప్రతి ఇంట్లో సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు

రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా కుప్పం నియోజకవర్గం

స్వర్ణ కుప్పంలో భాగంగా రూ.1292.74 కోట్ల అభివృద్ధి పనులు

తుమ్మిశిల ప్రజావేదికలో సిఎం చంద్రబాబు నాయుడు

చిత్తూరు: రైతుల పంపుసెట్లకు ఉచితంగా సౌర విద్యుత్ అందిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. శాశ్వతంగా విద్యుత్ ఛార్జీలు చెల్లించే పనిలేకుండా ప్రతి ఇంట్లో సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా నియోజకవర్గం నిలవబోతోందని చెప్పారు.'అభివృద్ధి, సంక్షేమం రెండూ సమానంగా ఉండాలి. సంపద సృష్టించి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలి. కుప్పం ప్రజలు తొమ్మిదిసార్లు నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించారు. వైకాపా పాలనతో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. అది తలచుకుంటే భయమేస్తోంది. వ్యవస్థలను నాశనం చేశారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో రూ.1292.74 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం తుమ్మిశిలో నిర్వహించిన 'ప్రజావేదిక' సభలో చంద్రబాబు మాట్లాడారు. కుప్పం రూపురేఖలు మార్చబోతున్నామని అన్నారు. గుంతలు లేని రోడ్లు చేస్తామని చెప్పాం.. పూర్తిచేశాం. కుప్పంలో రూ.1292.74కోట్లతో పనులు చేపట్టాం. రూ.3829 కోట్లతో హంద్రీనీవా ద్వారా చివరి ఆయకట్టుకు నీళ్లిస్తాం. 10 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి నియోజకవర్గంగా కుప్పం నిలిచేలా చర్యలు చేపడతాం. పీఎం సూర్యఘర్ కింద మూడు కిలో వాట్ల విద్యుత్ ఉత్పత్తికి బీసీలకు రూ.98 వేల రాయితీ ఇస్తాం. కుప్పం ప్రాంతానికి విమానాశ్రయం వస్తుంది. కుప్పం-హోసూరుకు సమాంతరంగా మరో రోడ్డు నిర్మాణం జరుగుతుంది. నియోజకవర్గానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు రానున్నాయని చంద్రబాబు తెలిపారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం బెంగళూరు నుంచి కుప్పం చేరుకున్న సీఎంకు జిల్లా, కుప్పం నియోజకవర్గ నేతలు, కలెక్టర్ సహా ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా మొత్తం రూ.1292.74 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి, సంక్షేమ, ప్రత్యేక పథకాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటిలో ఇప్పటికే రూ.125.13 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయి. రూ.47 కోట్లతో 30 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు పూర్తయ్యాయి. రూ. 42.5 కోట్ల వ్యయంతో 46 కిలోమీటర్ల మేర సీసీ రహదారులు,
65 కిలోమీటర్ల బీటీ రోడ్లు పూర్తి అయ్యాయి.
అలాగే తాగునీటి సరఫరా నిమిత్తం రూ.8.97 కోట్లతో పనులు పూర్తి అవగా.. గోకులం షెడ్లు రూ.7.63, వీధిదీపాలు రూ.3.7 కోట్లు, రూ.1.64 కోట్లతో పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి అయ్యింది. 1000 మంది మహిళా లబ్దిదారులకు కొత్తగా గ్యాస్ 3041 మంది లబ్దిదారులకు కొత్తగా పెన్షన్లను ముఖ్యమంత్రి అందజేశారు.

## తితిదేను అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తించాలి



భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్. వేదికపై నారాయణరావు, శ్రీరామ్, వెంకటేశ్వర్లు తదితరులు

విజయవాడ: తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తించాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కోరారు. బుధవారం విజయవాడలో నిర్వహించిన జాతీయ హిందూ ధార్మిక సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఇటీవల నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం ద్వారా భారతీయ ఆధ్యాత్మిక విలువలను ప్రపంచానికి చాటిచెప్పిందన్నారు. సాధు పరిషత్ గౌరవాధ్యక్షుడు అల్లూరి నారాయణరావు మాట్లాడుతూ.. దేవాలయాలపై ఇచ్చిన వివాదాస్పద జీవోను రద్దు చేయాలని, తిరుపతిని ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రకటించి మద్య, మాంస రహితంగా తీర్చిదిద్దాలని కోరారు.

**సమావేశంలో చేసిన తీర్మానాలు**

'గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి. అయోధ్య, కాశీ యాత్రలకు వెళ్లే భక్తులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలి. ప్రతి ఆలయ అర్చకుడికి గౌరవ వేతనం రూ.10 వేలు ఇవ్వాలి. ప్రతి గ్రామంలోని దేవాలయాల భూముల్లో గోశాలలు నిర్వహించాలి. ప్రతి జిల్లాలో తితిదే ఆధ్వర్యంలో నూతన విద్యాలయాలు ఏర్పాటు చేయాలి' అని కోరుతూ తీర్మానించారు.

ఈ కార్యక్రమంలో సాధు పరిషత్ రాష్ట్ర అధికార ప్రతినిధి తురగా శ్రీరామ్, గాయకుడు గజల్ శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, రవి, పెద్ద సంఖ్యలో సాధువులు పాల్గొన్నారు.



2 లో

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

అన్ని బీమా క్లెయిమ్‌లు అందిస్తాం

క్షతగాత్రుల వైద్య ఖర్చుల బాధ్యత మాదే

ప్రమాదంలో 40 మంది మృతి..33మందికి గాయాలు

ప్రభుత్వ దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తాం

కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటన

ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు. ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది. ప్రభుత్వం దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం' అని సిగాచీ కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదం ఘటనకు సంబంధించి దర్యాప్తుకు సహకరిస్తామని.. నిబంధనలు పాటిస్తాం అని ప్రకటనలో తెలిపింది.



2 లో

## మాజీ ప్రధాని షేక్ హసీనాకు 6నెలల జైలుశిక్ష



2 లో

## మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు

జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల జాతర



2 లో

## ఫార్మా భూములపై కాంగ్రెస్ గద్దలు

అడ్డంగా దోచుకుంటున్న నేతలు

రైతులను మోసం చేస్తున్నా పట్టించుకోరా: కెటిఆర్



2 లో

## పాశమైలారం ఘటనపై దర్యాప్తు చేపట్టాలి: ఓవైసీ

ఈ ఘటనలో 38 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, ఇది బాధాకరమైన ఘటన అని అన్నారు. మృతుల్లో ఎక్కువగా జార్ఖండ్‌కు చెందిన వారు ఉన్నారని తెలిపారు. గుర్తించలేనంతగా కాలిపోయిన మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు చేస్తున్నారని చెప్పారు.

ఎడిటర్ : సి. శేఖర్ యం

# దేశానికి మోడల్‌గా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్



హైదరాబాద్: ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఉండేలా తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్ అధారిటీని బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికి ఒక మోడల్‌గా ఉండేలా వ్యవస్థను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ ను పునర్వ్యస్థీకరించినట్లు వెల్లడించారు. ఈ సంస్థకు గౌరవ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉంటారని ఇందులో రెవెన్యూ, హోమ్, ఆర్థిక, వైద్య ఆరోగ్యం, భారీ నీటిపారుదల, రహదారులు భవనాలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ది శాఖల మంత్రులు సభ్యులుగానూ, చీఫ్ సెక్రటరీ మెంబర్ కన్వీనర్‌గాను, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో గోదావరి మరియు కృష్ణా నదీ పరివాహక జిల్లాల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో చీఫ్ సెక్‌లటరీ కె. రామకృష్ణారావు, విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ 'వాతావరణ మార్పుల వల్ల ఆకస్మికంగా వచ్చే వరదలు, వర్షాల సమాచారాన్ని ఐఎండీతో సమన్వయం చేసుకొని శాస్త్రీయంగా విశ్లేషించుకొని ఎప్పటికప్పుడు పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందించేలా వ్యవస్థను రూపొందించుకోవాలి. సమాచార వ్యవస్థ మరింత బలోపేతం కావాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో వర్షాలు, వరదలకు సంబంధం ఉన్న ఇరిగేషన్, విద్యుత్, హెల్త్, వ్యవసాయం, పోలీస్, రవాణా తదితర విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలను మనం అడ్డుకోలేం కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడానికి ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటే నష్టాన్ని వీలైనంతవరకు తగ్గించగలుగుతాం. ప్రధానంగా కృష్ణా గోదావరి పరీవాహక ప్రాంతాల అధికార యంత్రాంగం వరద ముంపును ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. దీనివలన మనం నష్టాన్ని తగ్గించినవారమవుతాం అన్నారు.నదీపరివాహక ప్రాంతాల్లో ఏ మేరకు వరద ఉధృతి వస్తే ఏఏ గ్రామాలు ముంపునకు గురౌతాయోనన్న సమాచారాన్ని నీటిపారుదల శాఖ ముందుగానే అందించాలి. ఇతర రాష్ట్రాలలో వచ్చే వరద వివరాలు, స్థానికంగా పడిన వర్షం వివరాలు, ఎంత నీటిని విడుదల చే?స్తారనే విషయాలు సవివరంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాల్లోని నివాసితులను వరదలు వచ్చిన ప్రతిసారీ సురక్షిత ప్రాంతాలకు తరలించడం కంటే వారికి శాశ్వత నివాసం కల్పించాలి. ఇందుకు సంబంధించి నివాసితుల వివరాలను గుర్తిస్తే అదనపు కోటా కింద ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని తెలిపారు. భారీ వర్షాలు, వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ మెకానిజాన్ని సిద్ధం చేసుకోవాలి. ఈ ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల గత ఏడాది నా నియోజకవర్గం పాలేరులో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేకపోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్ లిఫ్ట్ మెకానిజం ఏవిధంగా ఉండాలి, విపత్తు సంభవించిన ప్రాంతానికి ఏవిధంగా చేరుకోవాలి వంటి అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక
ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, సెక్రటరీ శివశంకర్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, పంచాయితీరాజ్ కమిషనర్ సృజన, సిపి డిసిఎల్ డైరెక్టర్ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ సహకార శాఖ

# ఫార్మా భూములపై కాంగ్రెస్ గద్దలు



హైదరాబాద్: హైదరాబాద్ ఫార్మాసిటీ భూములను కాంగ్రెస్ పార్టీ నేతల దోపిడి చేస్తున్నారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలవగానే ఫార్మాసిటీ ప్రాజెక్టును రద్దు చేసి, భూములను రైతన్నలకు తిరిగి ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కిన ముఖ్యమంత్రి, తమ కాంగ్రెస్ లీడర్లతో కలిసి ఫార్మాసిటీ భూములను కొట్టేస్తున్నారు. ఫార్మాసిటీ భూములపై కాంగ్రెస్ నేతలు గద్దల మాదిరి వాలి దోచుకుంటున్నారు. ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన రైతన్నలకు నష్టపరిహారంగా కేటాయించిన ఇండ్ల స్థలాలను కాంగ్రెస్ నేతలు తమ పేర్లపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. రైతన్నలకు దక్కాల్సిన ఇండ్ల స్థలాలను అతి తక్కువ రేట్లకు బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. రైతన్నలకు నష్టపరిహారం గా దక్కాల్సిన దానిని కాంగ్రెస్ నేతలు ఎందుకు దోచుకుంటున్నారని నిలదీసారు. రాష్ట్ర అభివృద్ధి కోసం భూములు ఇచ్చిన రైతన్నలను కూడా వదలకుండా, దోపిడి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ తీరు సిగ్గుచేటు అని కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మరిచిపోయి, ఇప్పుడు రైతులకు ఇవ్వాల్సిన భూములను కాంగ్రెస్ నేతలు స్వాధీనం చేసుకుంటున్నారన్న ఆరోపణలు చేశారు. కేటీఆర్ ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్‌లో, 'రంగారెడ్డి జిల్లాలో ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం ఇప్పటి వరకు హక్కుగా రావాల్సిన ఇంటి స్థలాలను ఇవ్వలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్టు, మీర్‌ఖాన్‌పేట లేఅవుట్‌లో పొజిషన్ ఇవ్వడమైతే ఫలించలేదని గుర్తు చేశారు.రాష్ట్ర అభివృద్ధికి తమ భూములు ఇచ్చిన రైతన్నలను వదలకుండా, నష్టపరిహారంగా ఇచ్చే భూముల్ని కూడా దోచుకుంటున్న తీరు సిగ్గుచేటు అంటూ కాంగ్రెస్

# పాశమైలారం ఘటనపై దర్యాప్తు చేపట్టాలి: ఓవైసీ

హైదరాబాద్:సంగారెడ్డి జిల్లాలోని సిగాచీ ఫార్మా కంపెనీలో పేలుడు సంభవించి పెద్ద సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు మరణించిన ఘటనపై ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. అదొక దురదృష్టకరమైన ఘటన అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించాలని కోరారు. ఈ ఘటనలో 38 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, ఇది బాధాకరమైన ఘటన అని అన్నారు. మృతుల్లో ఎక్కువగా జార్ఖండ్‌కు చెందిన వారు ఉన్నారని తెలిపారు. గుర్తించలేనంతగా కాలిపోయిన మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు చేస్తున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి సందర్శించిన తర్వాతనైనా ఘటనపై వేగంగా దర్యాప్తు జరుగుతుందని ఆశిస్తున్నానని అన్నారు.

ఈ ప్రమాదంలో సిగాచీ ఫార్మా ఫ్యాక్టరీ యాజమాన్యం తప్పిదం ఉన్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని ఒవైసీ డిమాండ్ చేశారు. కాగా సిగాచీ ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలిపేయి పెద్ద సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారు. సోమవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది.



# హిమాచల్‌లో భారీ వర్షాలు

చండీఘడ్: హిమాచల్‌ప్రదేశ్ లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవించాయి. ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతున్నాయి.ఈ వర్షాకాల సీజన్‌లో ఇప్పటి వరకూ 51 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు.భారీ వర్షాలకు హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలో బియాస్ నది ఉప్పొంగి ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తోంది. చండీగఢ్-మనాలీ హైవేలోని మండి-మనాలీ మార్గంలో అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొండచరియలు విరిగిపడిన కారణంగా రాకపోకలు నిలిచిపోయాయి. రాష్ట్రంలోని ప్రధాన నదులకు వరద ప్రవాహం పెరిగింది. పలు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. అనేక రోడ్లు ధ్వంసమయ్యాయి. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలోని స్టేట్ ఎమ్జ్గ÷న్సీ ఆపరేషన్ సెంటర్ జూన్ 20 నుంచి జులై 2 వ తేదీ వరకూ రాష్ట్రంలో వర్షాల కారణంగా జరిగిన నష్టంపై ఓ నివేదిక విడుదల చేసింది. ఆ నివేదికలో రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలను వెల్లడించింది. 'ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, పిడుగులు పడటం వంటి వర్షాల కారణంగా సంభవించిన ప్రమాదాల్లో 51 మంది మరణించారు. దాదాపు 22 మంది గల్లంతయ్యారు. మండి జిల్లాలో అత్యధికంగా 10 మంది మరణించారు. వర్షాలకు సంబంధించిన ఘటనల్లో 103 మంది గాయపడ్డారు' అని సదరు నివేదికలో వెల్లడించింది. వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా పలు జిల్లాల్లో అధికారులు పాఠశాలలను మూసివేశారు. మండి, సిర్మౌర్ జిల్లాల్లోని దాదాపు 250కిపైగా రహదారులను అధికారులు మూసివేశారు. అంతేకాదు 614 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, 130 నీటి సరఫరా పథకాలు ప్రభావితమయ్యాయి. ఇక భారీ వర్షాల నేపథ్యంలో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి భారత వాతావరణ శాఖ (ఎఓఅ) రెడ్ అలర్ట్ జారీ చేసింది.

# మేడారం సమ్మక్క జాతర తేదీలు ఖరారు



ములుగు: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల మహా జాతర తేదీలు ఖరారయ్యాయి. మేడారం మహా జాతర 2026 తేదీలను కోయ పూజారులు ప్రకటించారు. 2026 జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరుగనుంది.మేడారంలో 2026లో నిర్వహించే శ్రీ సమ్మక్క సారలమ్మ మహాజాతర తేదీలను పూజారులు ఖరారు చేశారు. జాతర తేదీలను పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ప్రకటించారు. బుధవారం మేడారంలోని ఎండోన్‌మెంట్ కార్యాలయంలో పూజారులు, పుర ప్రజలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు మాట్లాడారు.2026 జనవరి 28వ తేదీ నుంచి మేడారం జాతర ప్రారంభం అవుతుందని తెలిపారు. 28న బుధవారం సాయంత్రం కన్నెపల్లి నుండి సారలమ్మ, పూనుగొండ్ల నుండి పగిడిద్దరాజు, కొండాయి నుండి గోవిందరాజులను గద్దెలపైకి తీసుకొస్తారని, జనవరి 29వ సాయంత్రం చిలుకలగుట్ట నుండి సమ్మక్క తల్లిని గద్దె మీదకు తీసుకొస్తారని తెలిపారు. అదేవిధంగా జనవరి 30వ తేదీన వన దేవతలకు మొక్కులు చెల్లింపులు, జనవరి 31వ తేదీన తల్లుల వన ప్రవేశం ఉంటుందని ప్రకటించారు. అనివార్య కారణాల రీత్యా 2024 జాతర తేదీలను 9 నెలల ముందుగానే ప్రకటించారు. నాలుగు రోజుల పాటు ఈ జాతర జరుగుతుంది. ఆపై 30న వన దేవతలకు భక్తులు తమ తమ మొక్కులను చెల్లించే కార్యక్రమం ఉంటుంది. 31న సాయంత్రం 6 గంటల సమయంలో సమ్మక్క, సారలమ్మ దేవతలు, గోవింద రాజు, పగిడిద్ద రాజు దేవుళ్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుందని కోయ పూజారులు వెల్లడించారు. ఈ జాతరకు ఏర్పాట్లు చేయాల్సిందిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూజారులు కోరుతున్నారు. కాగా.. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం జాతర జరుగుతుంది.

# హెల్త్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ది



హైదరాబాద్: ఆుష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు .ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. గరంలోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణమన్నారు. ఇకపోతే గోశామహల్ లో నూతన ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించబోతున్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తయితే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళు తున్నామని

వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళు తున్నాని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలన్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని.. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# మాజీ ప్రధాని షేక్ హసీనాకు 6నెలల జైలుశిక్ష



ఢాకా: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు కోర్టు ధిక్కరణ కేసులో అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ 6 నెలల జైలుశిక్ష విధించింది. ఐసీటీ చైర్మన్ జస్టిస్ ఎండీ గోలం మోర్తుజా మొజుందార్ నేతృత్వంలో త్రిసభ్య ధర్మాసనం ఈ తీర్పును వెలువరించినట్టు 'ఢాకా ట్రిబ్యూన్' తెలిపింది. సుమారు ఏడాది క్రితం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనల నేపథ్యంలో షేక్ హసీనా పదవీచ్యుతురాలయ్యారు. వెంటనే దేశం వదిలిపెట్టి భారతదేశంలో ఆశ్రయం పొందుతున్నారు. ఢాకా కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ క్రైమ్ ట్రిబ్యునల్ షేక్ హసీనాకు గత జూన్‌లో అరెస్టు వారెంట్ చేసింది. బంగ్లాలోని తాత్కాలిక ప్రభుత్వం సైతం షేక్ హసీనాను రప్పించే ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో షేక్ హసీనాకు కోర్టు ధిక్కరణ కింద ఐసిటీ 6 నెలల జైలు శిక్ష విధించింది. బంగ్లా నుంచి పారిపోయిన 11 నెల తర్వాత హసీనాకు ఒక కేసులో జైలుశిక్ష పడటం ఇదే మొదటిసారి. కాగా, ఇదే కేసులో హసీనాతో పాటు గోవిందగంజ్‌కు చెందిన రాజకీయ నేత షకీల్ అకాండ్ బుల్బుల్‌కు కూడా ట్రిబ్యునల్ రెండు నెలల జైలుశిక్ష విధించింది. బంగ్లాదేశ్‌లో రాజకీయ అనిశ్చితి, ఆందోళనలు పతాక స్థాయికి చేరుకోవడంతో 2024 ఆగస్టు 5న షేక్ హసీనా ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసారు. ఢాకాలోని అధికార నివాసాన్ని ఖాళీ చేసి దేశం వదిలిపెట్టారు. అనంతరం క్రమంలో ఆమె న్యూఢిల్లీ చేరుకున్నారు. సురక్షిత ప్రాంతంలో ప్రస్తుతం ఆశ్రయం పొందుతున్నారు. స్వదేశంలో రిజర్వేషన్ ఆందోళనలు చెలరేగడం, ఆ తర్వాత జరిగిన అల్లర్లలో 1,400 మంది ప్రాణాలు కోల్పోయారని షేక్ హసీనాపై నేరాభియోగాలు నమోదయ్యాయి. అయితే తనపై వచ్చిన ఆరోపణలను షేక్ హసీనా తోసిపుచ్చారు.

# మృతుల కుటుంబాలకు కోటి పరిహారం



సంగారెడ్డి: పాశమైలారంలో జరిగిన ప్రమాదంపై సిగాచీ కంపెనీ స్పందించింది. పరిశ్రమలో పేలుడు కారణంగా 40 మంది మృతి చెందారని, మరో 33 మంది గాయపడినట్లు పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ప్రమాదంలో గాయపడిన వారికి పూర్తి వైద్యం అందిస్తామని, అన్ని బీమా క్లెయిమ్ ఇస్తామని స్పష్టం చేసింది. బాధిత కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని సిగాచీ కంపెనీ హామీ ఇచ్చింది. ఈ మేరకు సిగాచీ తరఫున కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'ప్రమాదంలో 40 మంది మృతి చెందారు. 33 మందికి గాయాలయ్యాయి. మృతుల కుటుంబాలకు పరిశ్రమ నుంచి కోటి పరిహారంతో పాటు అన్ని రకాల బీమా క్లెయిమ్ చెల్లిస్తాం. గాయపడ్డ వారికి పూర్తి వైద్యం అందిస్తాం. బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. పరిశ్రమ ప్రమాదంపై నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కి లేఖ రాశాం. మూడు నెలల పాటు కంపెనీ కార్యకలాపాలు మూసివేస్తున్నాం. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు. ప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం దర్యాప్తు చేస్తుంది. ప్రభుత్వం దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం' అని సిగాచీ కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాదం ఘటనకు సంబంధించి దర్యాప్తుకు సహకరిస్తామని.. నిబంధనలు పాటిస్తాం అని ప్రకటనలో తెలిపింది. ప్రమాదంలో గాయపడిన వారికి సాయం చేయటంతో పాటు వారి కుటుంబాలకు పునరావాసం కల్పిస్తామని వివేక్ కుమార్ పేర్కొన్నారు. 35 ఏళ్లలో ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ఇది ఘోర ప్రమాదని పేర్కొన్నారు. 3 నెలల పాటు కంపెనీని తాత్కాలికంగా మూసివేస్తున్నా ప్రకటించారు. కంపెనీని పదేళ్ల క్రితం ఎలాంగో గౌడకు లీజుకు ఇచ్చామని.. కంపెనీ బాధ్యతలు ఆయనే చూస్తున్నారని తెలిపారు. పేలుడు ఘటనలో ఎలాంగో గౌడ చనిపోవటంతో వివరాలు తెలియడం లేదని తెలిపారు.

# సుపరిపాలనలో తొలి అడుగు



మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

బ్రహ్మంగారిమఠం. ఉదయం ప్రతినిధి

మైదుకూరు మున్సిపాలిటీ 18 వ వార్డు నంద్యాల రోడ్డు నందలి రాజీవ్ కాలనీ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా "సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారు బుధవారం ప్రారంభించారు.

ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రజలకు వివరించారు .

ఇంటింటి పర్యటనలో భాగంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని, వెంటనే సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించమని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దాసరి బాబు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర కులాయిశెట్టి కుమారుడు జగన్ ఇతర నాయకులు కార్యకర్తలు ప్రజలు తగలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల (బాలురు)లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

**తరగతి గదులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, ఎం ఎల్ ఏ పుట్టా సుధాకర్ యాదవ్ విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్:జిల్లా కలెక్టర్.**

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



విద్యార్థులతో ముఖాముఖి చేసిన జిల్లా కలెక్టర్,ఎస్ పి,ఎం ఎల్ ఏ.. ఈ సందర్భంగా మహా గురుకులంలో చదువుతున్న8 వతరగతి విద్యార్థులతో ముచ్చటించిన విధానం ఎలా ఉంది కలెక్టర్:ఏయే సబ్జెక్టులు మీకు ఇష్టం..విద్యార్థులు:మ్యాథ్స్ సార్కలెక్టర్:స్కూల్ బ్యాగ్స్, పాఠ్య పుస్తకాలు అన్ని అందరికీ అందాయా విద్యార్థులు: అందాయి సార్కలెక్టర్:ఈ క్లాస్ లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారువిద్యార్థులు:45 మందికలెక్టర్:మీరు ఏ తరగతి లో ఇక్కడి కి వచ్చారు.విద్యార్థులు:చక్రధర్,లోహిత్ రంజన్ లు మేము8 వ తరగతి లో వచ్చాము సర్..కలెక్టర్:ముందు ఎక్కడ చదువు కొనే వారు..చక్రధర్,లోహిత్ రంజన్ లు మేము ముందు ప్రైవేట్ స్కూల్ లో చదువుకునే వారం సర్కలెక్టర్ : ఇక్కడ వాతావరణం ఎలా ఉంది విద్యార్థులు:చాలా బాగా ఉంది సార్..వంద శాతం అడ్మిషన్స్ పూర్తి చేయాలి...పాఠశాలలో పిల్లలకు అన్ని సదుపాయాలు,సౌకర్యాలు ఉండేలా చర్యలు చేపట్టండి: అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి మరియు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్..

**9 వ తరగతి విద్యార్థులతో..**

కలెక్టర్,ఎం ఎల్ ఏ:తల్లి దండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచు కొని వారు ఎంచుకొన్న రంగం లో ఉన్నత స్థాయి లో రాణించాలని అలా జిల్లా కు,రాష్ట్రానికి మంచి పేరు తీసుకొనిరావాలన్నారు.

**కలెక్టర్:విద్యార్థులు పెద్ద అయిన తర్వాత మీ లక్ష్యం ఏమిటి**

విద్యార్థులు:కొంత మంది ఐ ఏ ఎస్,మరి కొంత మంది ఐ పి ఎస్ లు,ఎం ఎల్ ఏ కావాలనుకొన్నది ఒకరు.కలెక్టర్:దేశానికి,రాష్ట్రానికి మంచి నాయకులు ఉంటేనే అభివృద్ధి జరుగుతుంది...ఎం ఎల్ ఏ:ఈ పాఠశాల ను ప్రారంభించడం లో జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులకు తక్కువ సమయం లో అందుబాటు లో తీసుకొని వచ్చారని కలెక్టర్ గారిని అభినందించారు.

**10 వ తరగతి విద్యార్థులతో...**

కలెక్టర్:ఈ విద్యా సంవత్సరం లో పదవ తరగతి ఫలితాలలో ఈ గురుకులం నుండి స్టేట్ ర్యాంక్ తీసుకొని రావాలి.

**విద్యార్థులు:బాగా చదువుతాము సార్ ..మంచి ర్యాంకు సాధన కు చదువుతాం సార్.**

కలెక్టర్:సంపూర్ణ అభివృద్ధి విద్య ద్వారానే సాధ్యం. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయడానికి విద్య లో అనేక సంస్కరణలు తీసుకొని రావడం జరుగుతున్నది. ప్రభుత్వం అందించే సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్య లో రాణించాలి.

**ఎస్ పి :విద్యార్థులు చదువు లో బాగా రాణించాలని, పట్టుదల తో ఇష్టంగా చదవాలి...**

అనంతరం జిల్లా కలెక్టర్ చిలుకూరు శ్రీధర్ ఈజీ అశోక్ కుమార్ మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ముచ్చటిస్తూ ఒక బృహత్తరమైన కార్యక్రమాన్ని అనుకున్న సమయానికి పూర్తి చేసి ఇవాళ పాఠశాల ప్రారంభోత్సవం చేశామంటే దాని వెనుక ఎంతో మంది అధికారులు సిబ్బంది వర్కర్స్ శ్రమ ఎంతో ఉందని వారిని కొనియాడారు బ్రహ్మంగారిమఠం మండలం తోట్లపల్లి సమీపంలో ఈ పాఠశాల ఏర్పాటు కావడం వల్ల ఈ ప్రాంతంలో ఉండే ప్రజలకే కాకుండా జిల్లా నలుమూలలో ఉండే విద్యార్థులందరికీ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు ఈ ప్రాంతంలో పాఠశాల ఏర్పాటు చేయడం వల్ల ఈ చుట్టూ గ్రామాలు కూడా బాగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు అంతకు ముందుకు పాఠశాల లోపల చెట్లను నాటి వాటికి మీరు పోశారు ప్రతి ఒక్కరు కూడా చెట్లను నాటే కార్యక్రమాన్ని ఒక బాధ్యతగా తీసుకొని అది ఆ చెట్టు పెరిగి పెద్దయ్యేంతవరకు దాని బాధ్యతను కూడా తీసుకోవాలని వారు పేర్కొన్నారు ఆ చెట్టును రక్షించిన తర్వాతే దానివల్ల ఉపయోగాలు వెలుగులోకి వస్తాయని ఆ చెట్ల వల్ల ఎన్నో రకాలైన ఉపయోగాలను మనమే ఉపయోగించుకుంటామని వారు తెలిపారు ఆ తర్వాత గురుకుల పాఠశాల గదులన్నింటినీ కలియ తిరుగుతూ పరిశీలించారు గదులలో టేబుళ్లు లాభంలో కావలసిన అన్ని రకాల పరికరాలు ఉన్నాయా లేదా అని సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకుంటూ వాటిని పరిశీలించారు అలాగే గ్రంథాలయం లో ఉన్న పుస్తకాలను పరిశీలిస్తూ అన్ని రకాల రోజు వారి పత్రికలను కూడా తెప్పించి విద్యార్థులు అందరి చేత చదివించేలా చూడాలని సంబంధిత పాఠశాల సిబ్బందిని ఆదేశించారు అలాగే విద్యార్థులు ఉంటున్న హాస్టల్ భవనాలను పరిశీలించారు విద్యార్థులు అడిగి భోజనాలు మీకు అందుతున్నాయా అని అడిగి తెలుసుకుని వారు సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ చంద్రమోహన్ ఎండిఓ శివకుమార్ ఎమ్మార్వో ఇంజనీరింగ్ అధికారులు ఇతర అన్ని శాఖల అధికారులతో పాటు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తిలేకంపల్లి వీరనారాయణరెడ్డి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్ఆర్ శ్రీనివాసులురెడ్డి సాంబశివారెడ్డి పూజా శివయ్య మల్లేపల్లి సుధాకర్ చిలమల నారాయణ జంగయ్య నాగయ్య వీరయ్య యువ నాయకుడు కానాల మల్లికార్జునరెడ్డి సర్పంచులు ఎంపీటీసీలు మాజీ సభ్యులు ప్రజలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన వారికి




కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్

బాలబాలికలతో ఆత్మీయ సమావేశం కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన వారికి ఆర్థిక ప్రయోజనాలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిన ఏడుగురు బాల బాలికలకు పిఎం కేర్ ద్వారా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆర్థిక సాయం అందజేస్తోంది. 18 సంవత్సరాల వయసు నిండేసరికి 10 లక్షల రూపాయలు వారి ఖాతాలో జమవుతాయి. జిల్లాలో కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన ఏడుగురు పిల్లలలో నలుగురికి 18 సంవత్సరాల నిండినందున వీరితో కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా అనాథ బాలబాలికతో మాట్లాడి వారి విద్య, జీవన విధానం తదితర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహకరిస్తున్నామని అన్నారు. కష్టపడి చదివి జీవితంలో నిలదొక్కుకోవాలని, పలువురికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. చెడు ఆలోచనలు చేయవద్దని, మంచి మార్గాల్లో పయనించాలని సూచించారు. ఈ సందర్భంగా పిల్లల సమస్యలను అడిగి తెలుసుకొని ఏం చదువుకోవాలన్నా ప్రభుత్వ సంస్థల్లో అడ్మిషన్లు ఇప్పిస్తామని సూచించారు. పిల్లలకు వారసత్వంగా వచ్చే ఆస్తులను వారికి సంక్రమించేలా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. పీఎం కేర్ ద్వారా జమ చేసిన సొమ్మును విద్యా అవసరాలకు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బ్యాంకు పాస్ బుక్, ఆరోగ్య కార్డులు అందజేశారు. ఈ పిల్లల్లో ఒకరు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతుండగా మరో విద్యార్థినికి ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అడ్మిషన్ ఇప్పించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఇంచార్జ్ డిడబ్ల్యూఓ సబిత, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ ధనలక్ష్మి, డిసిపిఓ పర్వీన్, పిఓలు తిరుపతి, శాంత, ఎల్సిపిఓ రాజు పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

ఉదయం న్యూస్ వనపర్తి



సబ్ రిజిస్టర్ కార్యాలయ నిర్మాణం పై విజ్ఞాపనసానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలో జీవో జారీ విడుదల చేయనున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మంగళవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ప్రత్యేకంగా కలిశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే వనపర్తి జిల్లా కేంద్రంలో సబ్ రిజిస్టర్ కార్యాలయా నూతన భవన నిర్మాణం పై విజ్ఞాపన సమర్పించడంతో .. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే భవన నిర్మాణాలకు సంబంధించిన జీవో విడుదల చేయనున్నట్లు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే పేర్కొన్నారుఈ సందర్భంగా %మీూ రాష్ట్ర ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి కి, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ కి, జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కి, పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి కి, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఒక శాతం జనాభా ఉన్న వర్గానికి అధ్యక్ష పదవా?:

ఉదయం న్యూస్ వనపర్తి



బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దన్నోజు అరవింద్ చారి

రాష్ట్ర జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు కాదని, ఒక శాతం ఉన్న వర్గానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కట్టబెట్టడం ఏంటని బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బుధవారం రోజున బీసీ కార్యాలయంలో ఒక ప్రకటన లో మాట్లాడారు. రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవి బీసీలకు ఇస్తామని ఊరడించి,ఊరించి బీసీలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీల జపం చేస్తుంటే, బిజెపి మాత్రం అగ్రకులాల జపం చేస్తుందని ఆరోపించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీని సీఎం చేస్తామన్న బిజెపి చివరికి ఫ్లోర్ లీడర్ కూడా కులాలకు కట్టబెట్టిందని అరవింద్ చారి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ అధ్యక్ష పదవి బీసీకి ఇవ్వని పార్టీ రేపు బీసీని సీఎం చేస్తానంటే బిజెపిని బీసీలు ఎప్పటికీ న మ్మరన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలపకుండా, బీసీలకు రాష్ట్ర పగ్గాలు ఇవ్వకుండా బిజెపి బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు బిజెపి లో అగ్రకుల హిందువులకు ఒక న్యాయం, బీసీ హిందువులకు ఇంకొక న్యాయమా? అని ప్రశ్నించారు. బిజెపిలో ఉన్న బీసీ నేతలు ఏమాత్రం ఆత్మ గౌరవం ఉన్న వెంటనే బిజెపికి రాజీనామా చేయాలని బిసి పొలిటికల్ జేఏసీ నా గర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి అన్నారు.

# కడప, ప్రొద్దుటూరు ఎంఈఓ లపై చర్యలలో జాప్యమేల !

## స్పందించకపోతే 9న డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా.

## యుటిఎఫ్ కడప జిల్లా శాఖ హెచ్చరిక.

బద్వేలు ఉదయం ప్రతినిధి



ఇటీవల విద్యాశాఖ చేపట్టిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ బదిలీల మ్యాన్యువల్ కౌన్సిలింగ్ నందు ప్రిఫరెన్షియల్ కేటగిరిలో కేటాయించవలసిన స్థానాల కంటే అధికంగా కేటాయించి, బదిలీల చట్టం-2025ను ఉల్లంఘించి ఇష్టారాజ్యంగా వ్యవహరించిన కడప, ప్రొద్దుటూరు మండల విద్యాశాఖాధికారులు డి.గంగిరెడ్డి, సావిత్రమ్మలపై చర్యలు తీసుకోవడంలో జాప్యం ఎందుకని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబులు ప్రశ్నించారు. వారిపై తక్షణమే చర్యలు తీసుకోకపోతే జులై 9వ తేదీ కడప డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు వారు తెలిపారు.

బుధవారం ఉదయం కడపలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈవో షేక్ శంషుద్దీన్ కు యుటిఎఫ్ కడప జిల్లా శాఖ పక్షాన ధర్నా నోటీసు అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ బదిలీల్లో కడప, ప్రొద్దుటూరు ఎంఈఓలు వ్యవహరించిన తీరు వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బదిలీల చట్టం-2025 ప్రకారం ప్రిఫరెన్షియల్ కేటగిరికి ఒక పాఠశాలలో 40 శాతానికి మించి పోస్టులు కేటాయించకూడదనే స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ కడప మరియు ప్రొద్దుటూరు మండల విద్యాశాఖాధికారులు చట్టాన్ని బేఖాతాలు చేస్తూ ప్రిఫరెన్షియల్ కేటగిరికి ఇష్టారాజ్యంగా పోస్టులు కేటాయించారన్నారు. బదిలీల కౌన్సిలింగ్ నందు కడప, ప్రొద్దుటూరు మండలాల పరిధిలో నిబంధనల కంటే ఎక్కువ పోస్టులను ప్రిఫరెన్షియల్ కేటగిరీలో చూపించి జనరల్ కేటగిరిలో ఉన్నవారికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. మండల విద్యాశాఖాధికారుల నిర్లక్ష్యం వల్ల దాదాపు పదిమంది జనరల్ కేటగిరి ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎంఈఓ ల నిర్లక్ష్య వైఖరి వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులతో పాటు ఒత్తిడికి గురయ్యారని వారు పేర్కొన్నారు. అధికారులు జరిగిన తప్పును గుర్తించి, కౌన్సిలింగ్ ను రద్దుచేసి తిరిగి కౌన్సిలింగ్ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, తప్పును సరి చేయకుండా అర్ధ రాత్రి తర్వాత బదిలీల ప్రక్రియను కొనసాగించారన్నారు. ఈ విషయంపై ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన చేపట్టగా ఉపాధ్యాయులకు జరిగిన నష్టాన్ని సవరించడంతోపాటు, నిర్లక్ష్యానికి, అక్రమాలకు బాధ్యులైన కడప, ప్రొద్దుటూరు ఎంఈఓ లపై తక్షణమే చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖధికారి హామీ ఇచ్చారన్నారు. ఎంఈఓ ల వైఖరిపై జిల్లా కలెక్టర్, విద్యాశాఖ కమిషనర్ లకు సైతం యుటిఎఫ్ పక్షాన ఫిర్యాదు చేశామన్నారు. బదిలీల కౌన్సిలింగ్ పూర్తయి 20 రోజులు దాటినా ఇంతవరకు ఎంఈఓ లపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తగదన్నారు. తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో కూడా ఇలాంటి సంఘటనలు పునరావృత్తమయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి, బదిలీల చట్టాన్ని ఉల్లంఘించిన కడప, ప్రొద్దుటూరు మండల విద్యాశాఖాధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే 10వ తరగతి పరీక్షల, మూల్యాంకన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పారితోషికాన్ని చెల్లించకుండా కాలయాపన చేయడం తగదన్నారు. పరీక్షలు, మూల్యాంకనం పూర్తయి మూడు మాసాలు కావస్తున్నా చెల్లింపులు చేపట్టకపోవడం తగదన్నారు. తక్షణమే పరీక్షల, మూల్యాంకన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు పారితోషికం చెల్లింపులకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ రెండు డిమాండ్లపై జూలై 9వ తేది డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు వారు తెలిపారు.

# తెలంగాణ మోడల్ స్కూల్ నాగ సముద్రాల విద్యార్థినీ విద్యార్థులకు

## చట్టాల గురించి అవగాహన కల్పించిన ఏసిపి ఎస్. సదానందం

కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్




మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, సీసీ కెమెరాలు, ఈవిటీజింగ్ సైబర్ నేరాల గురించి, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన హుస్నాబాద్ ఏసిపి ఎస్. సదానందం, కోహెడ ఎస్ఐ అభిలాష్, మరియు హుస్నాబాద్ షీటీమ్ బృందంఅత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేయాలి.విద్యార్థి దశ చాలా కీలకం ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకున్న వారు ఉన్నతంగా ఎదుగుతారు. ప్రేమ, పెళ్లి అంటూ ఆకర్షణకు లోనై జీవితాలను నాశనం చేసుకోవద్దు,చదువుకునే సమయంలో చెడు ఆలోచనలకు తావియ్యకూడదు ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలి. తల్లిదండ్రులను విద్యను నేర్పిన గురువులను జీవితంలో ఎప్పుడూ మర్చిపోవద్దు.సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి.అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి.

గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు

తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకోవాలి.

నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది

హుస్నాబాద్ ఎస్. సదానందం మాట్లాడుతూ. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నరసింహులు, వైస్ ప్రిన్సిపల్ అన్నపూర్ణ, మరియు అధ్యాపకులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా టివి న్యూస్ ఛానల్ రిపోర్టర్ మండల మీడియా యువ ప్రతినిధి జయపాల్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు



**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

శిరివెళ్ళ:బీ శిరివెళ్ళ మండల పరిధిలోని మండల కేంద్రానికి చెందిన ప్రజా టివి న్యూస్ ఛానల్ యువ రిపోర్టర్ స్నేహశీలి, నిరాడంబరుడు, ఆప్త మిత్రుడు, మంచి మనసున్న మానవతా మూర్తి, ప్రేమ కరుణ దయగల మీడియా ప్రతినిధి విలువలతో కూడిన వికాస తేజస్సు గల జయపాల్ గారు నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. సకల దేవతలు ఆశీస్సులు పెద్దల దీవెనలు, విలువలతో కూడిన వ్యక్తిత్వం మానవత్వం మంచితనం, నీతి, నిజాయితీ,విలువలు, విశ్వసనీయత నిలువెత్తు రూపంగా సమాజంలో ఉత్తమ పౌరునిగా నీ జీవితం శోభాయామానంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరొకసారి జన్మదిన శు భాకాంక్షలు.ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సిరి, సంపదలతో తులతూగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ



## మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు

**ఉదయం న్యూస్ రుద్ర వరం**

రుద్రవరం మండలంకు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ రఫీ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి పుష్పగుచ్చాన్ని అందించడం జరిగింది..అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు నూతనంగా నియమితుడైన ఎస్సై మహమ్మద్ రఫీ కి అభినందనలు తెలుపుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని అసాంఘిక కార్యకలాపాలు చేసే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు...

## ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు గుర్తింపు రద్దు చేయాలి...DSF, PDSO డిమాండ్.....

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**



బుధవారం:-%DSF% జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్, %PDSO% రాష్ట్ర నాయకుడు తిరుమలేష్ మాట్లాడుతూ..... ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఫీజులు వసూలు చేస్తూన్నారు. కొన్ని పాఠశాల యాజమాన్యలు స్కూల్ ఫీజు, యూనిఫామ్ ఫీజు బస్సు ఫీజు, ట్యూషన్ ఫీజు, డిపాజిట్ ఫీజ్, అని, ఇలా రకరకాల పేర్లతో తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఇంత చేస్తున్నా, కూడా, విద్యాశాఖ అధికారులు నిమ్మకనీరెత్తు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించాలని, డి.ఎస్.ఎఫ్ పి.డి.ఎస్.ఓ విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో దశలవారీగా ఉద్యమాలు చేపట్టేందుకు సిద్ధమవుతామని ప్రభుత్వ విద్యాశాఖ అధికారులకు హెచ్చరిస్తున్నాము.... ఈ కార్యక్రమంలో %DSF, PDSO% నాయకులు నవీన్ రాజ్ కుమార్ కిరణ్ పాల్గొనడం జరిగింది....

## పిడుగురాళ్లలో ఘనంగా డాక్టర్స్ డే అవార్డ్స్, సన్మాన సభ

### ముఖ్య అతిథిగా ఐఎంఏ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోటూరి చంద్రబోస్

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జూలై 02 :**



నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్, పిడుగురాళ్ల బ్రాంచ్, డాక్టర్ ధూళిపాళ్ళ భరత్ కుమార్ అధ్యక్షతన "డాక్టర్స్ డే అవార్డ్స్ సన్మాన సభ 2025 ను, పిడుగురాళ్ల భవనసి కల్యాణ మండపంలో మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి, డాక్టర్ మొటూరి చంద్ర బోస్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. పల్నాటి ప్రజలకు జీవిత కాలం గా చేస్తున్న విశిష్ట వైద్య సేవలకు గుర్తింపుగా సీనియర్ వైద్యులకు "డాక్టర్ అఫ్ డిస్టింక్షన్ అవార్డు, 2025 సంవత్సరం కు గాను డాక్టర్స్ ను ఎంపీక చేసి సన్మానిచచడం జరిగింది. ఈ సభ ను ముఖ్యఅధితి జ్యోతి ప్రజలన చేసి ప్రారంభిచారు. తదుపరి ఆయన చేతులమీదుగా డాక్టర్ భరత్ కుమారు పిడుగురాళ్ల బ్రాంచి లోగోని ఆవిష్కరింపచేశారు. డాక్టర్ బి. సి. రోయ్ ని గుర్తు చేసుకుని అయన చిత్రపటానికి పుష్పమాల తో గౌరవించారు. ఈ కార్యక్రమం లో ఐ. ఎం. ఏ, పిడుగారాళ్ల బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ ధూళిపాళ్ళ భరత్ కుమార్, ముఖ్య అతిధి డాక్టర్ మొటూరి సుభాష్ చంద్ర బోస్ చేతులు మీదుగా పలువురు సీనియర్ వైద్యులకు అవార్డులు అందజేశారు. అనంతరం వారిని పూలమాలలతో, దుశ్శాలు వాలతో ఘనంగా సన్మానించారు. అలా సన్మానించ బడిన వారి లో కారంపూడి లోని శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ నాయుడు వసంత రావు, పిడుగురాళ్ల లోని చిగురుపాటి హాస్పిటల్ అధినేత డాక్టర్ సి. సి. సుబ్బారావు, నీరజ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ డాక్టర్ బాదాం శివారెడ్డి, విజయ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ కె. వి. సుబ్బారావు, రామకృష్ణ నేత్రలయం అధినేత డాక్టర్ ఆలా సాంబశివ రావు ఉన్నారు. ఈ అవార్డు గ్రహీతలు 40 సంవత్సరాల పైబడి వైద్య సేవలు అందిస్తూ, ఏ సదుపాయలు లేని రోజులనుండి ఈ పల్నాటి ప్రజలకు, మరియు అసోసియేషన్ కు అనేక విధములు గా సేవలు చేస్తూ వృత్తి లో రానించి ప్రజల మన్ననలు పొంది యున్నారు. వీరి వైద్య సేవలను పలువురు డాక్టర్స్ కొనియాడారు. వీరికి వేద పండితుల ఆశీర్వచనం తో పూర్ణ కుంభం తో, మంగళ వాయిధ్యాల్తో సభలోనికి ఆహ్వానించి, డాక్టర్ అఫ్ డిస్టింక్షన్ అవార్డు ప్రధానము చేసి, ఘనంగా సన్మానించడం జరిగింది. అధ్యక్షులు డాక్టర్ ధూళిపాళ్ళ భరత్ కుమార్ మాట్లాడుతూ, వారికీ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి పల్నాటి ప్రజలకు, అసోసియేషన్ కు సేవలు చేయాలనీ కోరుకున్నారు. ముఖ్యఅతిది, సుభాష్ చంద్ర బోస్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ లో 99 బ్రాంచి లు ఉండగా, పిడుగురాళ్ల బ్రాంచి ఈ సంవత్సర కాలం లో భరత్ కుమార్ అధ్యక్షతన 17 వ స్థానం కు చేరిందని తెలియచేస్తూ, ఈ విజయం బ్రాంచి సభ్యుల సహకారం తోనే సాధ్యమని కొనియాడారు. విజయవాడ వరదల సమయయం లో ముఖ్యమంత్రి సహాయనీదికి ఐ. ఎం. ఏ రాష్ట్ర శాఖ 25 లక్షల రూపాయలు అందించగా, అందులో పిడుగురాళ్ల బ్రాంచి నుండి లక్షరూపాయలు అందించారాని, ప్రజాసేవలో కూడా తమవంతు పాలుపంచుకున్నారని కొనియాడారు.

# ఎలక్ట్రిక్ వాహనాలు కొనేవారికి శుభవార్త..

ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేయాలని భావిస్తున్న వారికి అదిరే శుభవార్త. విద్యుత్తు వాహనాలపై రాయితీ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పరిశ్రమ వర్గాల నుంచి వస్తున్న డిమాండ్ల నేపథ్యంలో ఫేమ్-2 రాయితీ పథకాన్ని మరో 4 నెలల పాటు పొడిగిస్తోంది. ఆ వివరాలు ఓసారి తెలుసుకుందాం.

దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు మంచి డిమాండ్ ఉంది. ఎలక్ట్రిక్ స్కూటర్లు, బైక్స్, ఆటోలు, కార్లు కొనుగోళ్లు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో విద్యుత్తు వాహనాల తయారీ, వినియోగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఫేమ్-2పథకాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీని ద్వారా రాయితీలు కల్పిస్తోంది. ఇప్పుడు ఈ ఫేమ్ 2 పథకాన్ని మరో నాలుగు నెలల పాటు పొడిగిస్తున్నట్లు సమాచారం. అందుకోసం అదనంగా రూ. 500 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలుస్తోంది. ఐదేళ్ల క్రితం ప్రారంభమైన ఈ స్కీమ్ 2024 మార్చి 31 తో ముగియనుంది. ఈ క్రమంలో ఈ రాయితీ పథకాన్ని మరో 4 నెలల పాటు పొడిగించాలని కేంద్రం నిర్ణయం



తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించినట్లు జాతీయ మీడియాల్లో వార్తలు వచ్చాయి.

ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమ నుంచి వస్తున్న డిమాండ్ల నేపథ్యంలో కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఫేమ్ 2 రాయితీ పథకాన్ని తాత్కాలికంగా పొడిగిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నట్లు సీఎన్‌బీసీ- టీవీ 18 వెల్లడించింది. విద్యుత్తు వాహనాల విక్రయాలు క్రమంగా పుంజుకుంటున్న క్రమంలో ఈ పథకాన్ని తొలగించడం ప్రతికూల ప్రభావం చూపుతుందని పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ధరలు పెరగడంతో విక్రయాలు ఒక్కసారిగా పడిపోయే ప్రమాదం ఉందని పేర్కొంటున్నాయి.

ఫేమ్- పేరిట ఇప్పటికే రెండు విడతల్లో ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లకు రాయితీలు అందించింది కేంద్ర ప్రభుత్వం. ఫేమ్- 3 ని కూడా తీసుకొచ్చే ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆర్థిక శాఖకు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రతిపాదనలు సైతం పంపించింది. రూ. 12,600 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేసింది. తాజాగా ఫేమ్- 2 పొడిగింపు నేపథ్యంలో ఫేమ్- 3 రాయితీ పథకానికి సార్వత్రిక ఎన్నికల తర్వాతే ఆమోదం లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫేమ్- 3 దాదాపు రెండేళ్ల పాటు అమలులో ఉండే అవకాశాలు ఉన్నాయి. ఎలక్ట్రిక్ ట్రక్కులు, ట్రాక్టర్లు, ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు, ప్రయాణికుల వాహనాలకు రాయితీలు అందించేందుకు ఫేమ్ 3 తీసుకురానుంది. వాహన్ వెబ్‌సైట్ ప్రకారం 2024 ఫిబ్రవరిలో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు 24 శాతం పెరిగాయి. 2023, ఫిబ్రవరి నెలలో 66,053 యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి.. ఈ సారి అవి 81,963 యూనిట్లకు పెరిగింది. ఈ ఆర్థిక 2023-24 ఏడాదిలో 8 లక్షలకు పైగా ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు జరిగాయి. అందులో ఎక్కువగా టూ వీలర్లు ఉన్నట్లు తెలుస్తోంది.

# మహిళల కోసం స్పెషల్..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు బ్యాంకులు మహిళల ఆర్థికాభి వృద్ధిపై ప్రత్యేక ఫోకస్ పెట్టాయి. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాలు, బ్యాంకులు అందిస్తున్న వివిధ పథకాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం వివిధ రకాల సంక్షేమ, ఆర్థికాభివృద్ధి కోసం వివిధ రకాల పథకాలను అమలు చేస్తున్నాయి. వర్గాల వారీగా చాలా రకాల పథకాలు తీసుకొస్తుంటాయి. అయితే, అందులో కొన్ని మాత్రమే ప్రజలకు చేరువవుతున్నాయి. చాలా పథకాల పేర్లు కూడా ప్రజలకు తెలియకపోవడం గమనార్హం. అలాగే ప్రభుత్వాలు, బ్యాంకులు మహిళా సాధికారత కోసం ఎన్నో రకాల పథకాలను అందిస్తున్నాయి. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం అందిస్తున్న ఈ పథకాల గురించి ఈ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓసారి తెలుసుకుందాం. ఆర్థిక వ్యవస్థలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటు న్నాయి. అందులో భాగంగా వారికి ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నాయి. సేవింగ్స్ ఖాతాల నుంచి ఫిక్స్‌డ్ డిపాజిట్లు, క్రెడిట్ కార్డులు, రుణాలు వంటి ఎన్నో రకాల ప్రత్యేక పథకాలను తీసుకొచ్చి లబ్ధిచేకూ రుస్తున్నాయి. అలాగే బ్యాంకులు సైతం వివిధ రకాల స్కీమ్స్, ప్రత్యేక ఆఫర్ల ద్వారా మహిళలకు అండగా నిలుస్తున్నాయి. మహిళాసాధికారత కోసం దేశీయ అతిపెద్ద బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్త్రీ శక్తి స్కీమ్ తీసుకొచ్చింది. దీని ద్వారా తమ వ్యాపారాన్ని విస్తరించుకునేందుకు రూ.50 లక్షల వరకు తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తోంది. మరోవైపు.. ఓరియంటల్ బ్యాంక్ మహిళా వికాస్ యోజన పేరుతో మహిళల చిన్న వ్యాపారాలకు రూ. 25 లక్షల వరకు ఎలాంటి కొల్లాటరల్ లేకుండా రుణాలు ఇస్తోంది. అలాగే భారతీయ మహిళా బ్యాంక్, అన్నపూర్ణ స్కీమ్ వంటివి సైతం మహిళల కోసం తీసుకొచ్చారు. ప్రభుత్వ పథకాలు.. మహిళలు వ్యాపారంలో రాణించేందుకు స్కీమ్ ద్వారా వ్యాపారాలకు కావాల్సిన రుణాలు, గ్రాంట్లను అందించడంతో పాటు శిక్షణ సైతం ఇస్తోంది కేంద్ర ప్రభుత్వం. అలాగే మహిళా శక్తి కేంద్రాల ద్వారా కూడా నైపుణ్యాభి వృద్ధిలో శిక్షణ ఇస్తోంది. వీటి ద్వారా మహిళలు ఉపాధి పొందేందుకు కృషి చేస్తోంది. అలాగే మహిళా ఇ-హాత్ ద్వారా తమ వ్యాపారాలు, ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేందుకు అవకాశాలు కల్పిస్తోంది. అలాగే ముద్రా లోన్స్ లో మహిళలకు అధిక ప్రాధాన్యం కల్పిస్తోంది. ప్రధాన మంత్రి రోజ్గార్ యోజన, మహిళా ఉద్యమ్ నిధి, ఉద్యోగిని స్కీమ్స్, లక్‌పతిదీదీ స్కీమ్ వంటివి తీసుకొచ్చింది కేంద్రం. మహిళా సాధికారత కోసం చాలా రకాల పథకాలు అందిస్తోంది. పెట్టుబడుల విషయానికి వస్తే.. మహిళా సమ్మాన్ బచత్ పత్ర యోజన ప్రకటించారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్. ఈ స్కీమ్ ద్వారా 7.5 శాతం వడ్డీ ఇస్తోంది. అలాగే 10 ఏళ్లలోపు ఆడ పిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన స్కీమ్ తీసుకొచ్చారు. దీని ద్వారా 8.2 శాతం మేర వడ్డీ కల్పిస్తోంది. అలాగే మహిళా సమ్మాన్ సేవింగ్స్ స్కీమ్ ద్వారా రెండేళ్ల డిపాజిట్లపై అధిక వడ్డీ కల్పిస్తోంది. వీటితో పాటు నెలవారీ కనీస బ్యాలెన్స్, బ్యాంక్ లావాదేవీల్లో ప్రత్యేక ప్రయోజనాలు కల్పిస్తున్నాయి బ్యాంకులు. వివిధ రకాల లోన్ల ప్రాసెసింగ్ ఫీజు, వడ్డీ రేట్లపైనా పలు బ్యాంకులు డిస్కౌంట్స్ అందిస్తున్నాయి.

# 217 సార్లు కోవిడ్ టీకా వేయించుకున్న 62 ఏళ్ల వ్యక్తి..

నాలుగేళ్ల కిందట ప్రపంచంపై కరోనా మహమ్మారి దాడిచేసి లక్షల మంది ప్రాణాలను తీసింది. ఈ వైరస్ బారినపడి కోట్లాది మంది బాధితులయ్యారు. కోవిడ్-19ను అడ్డుకోడానికి యుద్ధ ప్రాతిపదికన అన్ని దేశాలు టీకాల కోసం ప్రయోగాలు మొదలుపెట్టాయి. క్లినికల్ ట్రయల్స్ నిర్వహించి, వ్యాక్సిన్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. వ్యాక్సిన్లు రావడంతో జనం కుదుటపడ్డారు. కానీ, వీటి వల్ల కూడా దుష్ప్రభావాలు ఉన్నాయనే ప్రచారం కూడా సాగింది. కానీ, దీనికి విరుద్ధంగా ఓ వ్యక్తి 200 డోస్‌లు తీసుకున్నాడు.ప్రపంచానికి కంటిమీద కునుకులేకుండా చేసిన కరోనా మహమ్మారిని నిలువరించే టీకా అందుబాటులోకి రాగానే ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. రెండు డోస్‌లు వేసుకుని, తరువాత బూస్టర్ డోసుపై చాలా చర్చ జరిగింది. కానీ, అయితే జర్మనీకి చెందిన ఓ వ్యక్తి ఏకంగా 2017సార్లు కోవిడ్-19 టీకా తీసుకున్నాడు. కేవలం 29 నెలల వ్యవధిలోనే ప్రయివేట్‌గా టీకా తీసుకున్న విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. పోనీ 62 ఏళ్ల అతడు క్లినికల్ ట్రయల్స్‌లో భాగంగా తీసుకున్నాడా? అంటే అదీకాదు. వైద్య సలహాలకు విరుద్ధంగా ఇలా చేసినట్టు ఈ కేసు గురించి ది లాన్సెట్ ఇన్ఫెక్టిసియస్ డిసీజెస్ జర్నల్ ప్రచురించింది. ఆయన తీసుకున్న 217 డోసుల్లో 134 అధికారిక వర్గాల ద్వారా తీసుకున్నట్టు ధ్రువీకరించారు. మిగతా 83 మాత్రం ఆయన తనకు తానుగా తీసుకున్నాడు.

అయితే, ఆయనకు ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలూ ఎదురు కాలేదని ఎర్లాంజెన్-న్యూరెంబర్గ్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు చెప్పారు. 'ఈ విషయాన్ని మీడియా ద్వారా తెలుసుకున్నాం' అని ఆ యూనివర్సిటీ మైక్రోబయాలజీ విభాగానికి చెందిన డాక్టర్ కిలియన్ స్కోబర్ పేర్కొన్నారు. "మేం ఆయనను వివిధ పరీక్షల కోసం ఎర్లాంజెన్ యూనివర్సిటీకి రప్పించాం.. ఆయన కూడా ఈ పరీక్షలు చేయించుకోవడానికి ఎంతో ఆసక్తి చూపారు. ఆయన నుంచి రక్తం, లాలాజాల నమూనాలను సేకరించాం" అని డాక్టర్ కిలియన్ స్కోబర్ తెలిపారు.

**కోవిడ్ టీకాలు దుష్ప్రభావాలకు కారణ మవుతా యి. వీటిలో టీకా తీసుకున్న ప్పుడు చేయి నొప్పి కలగడమనేది ఓ సాధారణ ప్రభావం. లేదంటే జ్వరం, అలసట, తలనొప్పి, కళ్లు తిరగడం వంటి లక్షణాలు ఉంటాయి. 'అతడి రోగనిరోధక వ్యవస్థ పనితీరును అంచనా వేయడానికి వివిధ గుర్తులను కూడా పరిశీలించారు. ఇందులో ప్రధానమైన రెండు కణ వ్యవస్థ లు కణాలు, కణాలు ఉన్నాయి. హైపర్ వాక్సినేషన్ ద్వారా తరుచూ వైరస్‌కు గురికావడం రోగనిరోధకతను దెబ్బతీ స్తుందనే ఆందోళనలకు విరుద్ధంగా అతడి లో కణాలు, కణాల ఉత్పత్తి పరిమాణాన్ని పెంచింది' అధ్యయనం కనుగొంది.**




వీటితోపాటు గతంలో ఆయన నుంచి వైద్య పరీక్షల కోసం తీసుకున్న గడ్డకట్టిన రక్త నమూనాలను పరీక్షించారు. "అధ్యయనం సమయంలో మరోసారి ఆయన టీకా తీసుకున్నప్పుడు కూడా మేం రక్త నమూనాలను సేకరించాం" అని చెప్పారు. "టీకాలకు రోగనిరోధక వ్యవస్థ ఎలా ప్రతిస్పందిస్తోందనే విషయాన్ని నిర్ధరించడానికి ఈ నమూనాలను ఉపయోగిస్తాం' అని తెలిపారు.

ఒక వ్యక్తికి 217 సార్లు టీకాలు ఇచ్చారనే విషయంపై మాగ్దెబర్గ్ నగర పబ్లిక్ ప్రాసిక్యూటర్ విచారణ ప్రారంభించారు. ఈ మేరకు ఆయన 130 సార్లు టీకాలు ఇచ్చినట్టుగా ఆధారాలు సేకరించారు. అయితే దీనిపై ఇప్పటిదాకా నేరాభియోగాలు నమోదు చేయలేదు. కోవిడ్ టీకాలు ఇన్ఫెక్షన్లకు కారణం కావు. కానీ వ్యాధులతో ఎలా పోరాడాలో శరీరానికి నేర్పుతాయి. అయినప్పటికీ, 'హైపర్ వాక్సినేషన్' నియమావళికి నేరుగా ఆపాదించవచ్చా? అనేది అస్పష్టంగా ఉందని పరిశోధకులు హెచ్చరించారు. అల్బెర్ట్ ఐన్‌స్టీన్ కాలేజ్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన మైక్రోబయాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎమిలీ హ్యాపీ మిల్లర్ మాట్లాడుతూ.. 'సరైన మార్గదర్శకాలను అనుసరించకుండా ఓ వ్యక్తి వందల సంఖ్యలో కోవిడ్ టీకాలు తీసుకోవడం అనేది చాలా అసాధారణ సంఘటన.. టీకా మొదటి మూడు డోస్‌లతో రక్షించిడం వల్ల బహుశా అతడు కోవిడ్ బారినపడకపోవచ్చు. అతని ప్రవర్తన గురించి కూడా మాకు ఏమీ తెలియదు.' అని అన్నారు. ఎంఆర్ఎన్ఏ టీకాలు శరీర కణాలకు వైరస్‌కు సంబంధించిన జెనెటిక్ కోడ్‌ను చూపేలా పనిచేస్తాయి. దీన్ని రోగనిరోధక వ్యవస్థ గుర్తించి కోవిడ్ మీద పోరాటం చేయడం ఎలాగో తెలుసుకుంటుంది. కానీ, పదేపదే టీకాలు ఇవ్వడం వల్ల రోగనిరోధక వ్యవస్థలోని కొన్ని కణాలు క్రియాశీలతను కోల్పోతాయి. అయితే, ఆశ్చర్యకరంగా ఈ జర్మనీ వ్యక్తిలో అలాంటి లక్షణాలేవీ కనిపించలేదని పరిశోధకులు గుర్తించారు. దీంతోపాటు ఎప్పుడూ కరోనా బారినపడిన లక్షణాలను కూడా గుర్తించలేదు.

రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు తాము ఈ 'హైపర్ వ్యాక్సినేషన్' విధానాన్ని ఆమోదించబోమని పరిశోధకులు తెలిపారు. అయితే జర్మనీ వ్యక్తిపై జరిపిన అధ్యయనం ద్వారా ఎలాంటి తుది నిర్ణయానికీ రాలేకపోయారు గానీ, కొన్ని సూచనలు చేయగలిగారు. "తాజా పరిశోధనల ద్వారా సాధారణ టీకాలతో పాటు మూడు డోసుల వ్యాక్సినేషన్ అనేది ఆమోదనీయమైన విధానమే' అని యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. కోవిడ్ టీకాలు సాధారణంగా సమయానుకూలంగా ఇస్తారు. కానీ రోగనిరోధక వ్యవస్థ అతి బలహీనంగా ఉన్న కొంత మందికి ఇతర సమయాల్లో అవసరాన్ని బట్టి అదనపు డోసులు ఇవ్వాల్సి రావచ్చు. ఇలాంటి వారిని జాతీయ ఆరోగ్య సంస్థే సంప్రందించి, అర్హులను గుర్తిస్తుంది. కోవిడ్ టీకాలు దుష్ప్రభావాలకు కారణమవుతా యి. వీటిలో టీకా తీసుకున్నప్పుడు చేయి నొప్పి కలగడమనేది ఓ సాధారణ ప్రభావం. లేదంటే జ్వరం, అలసట, తలనొప్పి, కళ్లు తిరగడం వంటి లక్షణాలు ఉంటాయి. 'అతడి రోగనిరోధక వ్యవస్థ పనితీరును అంచనా వేయడానికి వివిధ గుర్తులను కూడా పరిశీలించారు. ఇందులో ప్రధానమైన రెండు కణ వ్యవస్థలు కణాలు, కణాలు ఉన్నాయి. హైపర్‌వాక్సినేషన్ ద్వారా తరుచూ వైరస్‌కు గురికావడం రోగనిరోధకతను దెబ్బతీస్తుందనే ఆందోళనలకు విరుద్ధంగా అతడిలో కణాలు, కణాల ఉత్పత్తి పరిమాణాన్ని పెంచింది'

# పేద విద్యార్థులకు వరం.. మహా గురుకులం..!

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**మైదుకురు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తోకలిసి డా. బి.ఆర్. అంబేద్కర్ మహా గురుకుల విద్యాలయంలో తరగతుల ప్రారంభోత్సవం**

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి




నాణ్యమైన విద్య, అధునాతన వసతులతో రూపుదిద్దుకున్న డా. బి.ఆర్. అంబేద్కర్ (బాలుర) మహా గురుకులం విద్యాలయం.. పేద విద్యార్థుల పాలిట వరం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అభివర్ణించారు. బుధవారం బి.మఠం మండలంలో నూతనంగా ఏర్పాటైన డా.బి.ఆర్.అంబేద్కర్ మహా గురుకులం (బాలుర) విద్యాలయంలో ఆకాడమిక్ భవనాల్లో తరగతులు, వసతి గృహ భవనాల జిల్లా కలెక్టర్ డి.. శ్రీధర్ చెరుకూరి, మైదుకురు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జిల్లా ఎస్పీ ఈజీ.అశోక్ కుమార్ లతో కలిసి ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... బి.మఠం మండల కేంద్రానికి సమీపంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు, వసతులతో సువిశాల ప్రాంగణంలో రూపు దిద్దుకున్న డా. బి.ఆర్. అంబేద్కర్ మహా గురుకులం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు వచ్చిందన్నారు. దాదాపు వెయ్యి మంది విద్యార్థులకు విద్యా వసతులు కల్పించగల సామర్థ్యం ఉన్న ఈ బాలుర మహా గురుకులంలో.. ఈ విద్యా సంవత్సరానికి గాను 640 మంది విద్యార్థులతో అడ్మిషన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. ఆధునాథనమైన సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందించే మహా గురుకులంలో.. చేరేందుకు అర్హులైయిన పేద విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఈరోజు భారత దేశం ఆర్థిక అభివృద్ధిలో 4వ స్థానంలో నిలుచుందంటే.. అందుకు కారణం మన విద్య వ్యవస్థపై మన ప్రభుత్వాలు చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ వల్లనే అన్నారు. మన పూర్వీక మహా ఋషులు అవలంభించిన ఒక విలువలతో కూడిన విద్య వ్యవస్థ మన దేశంలో ఇప్పటికీ కొనసాగుతోందని.. అలాంటి విద్యా వ్యవస్థే.. ఈ గురుకుల విద్యాలయ వ్యవస్థ అన్నారు. సమాజంలో పిల్లలకు అద్భుతమైన విద్యను అందించడమే.. ఒక గొప్ప నాయకుడి నిజమైన బాధ్యత అన్నారు. ఎక్కువగా రాజాకీయ నాయకులు తమ ఊర్లలో మౌలిక సదుపాయాలను కల్పించేందుకే. మొగ్గు చూపుతారన్నారు. అయితే... మైదుకురు ఎమ్మెల్యే మాత్రం మౌలిక వసతులకంటే ముందు విద్యాలయాన్ని నెలకొల్పితే.. ఎంతో మంది విద్యావంతులు, వారి ద్వారా ఎంతో మంది ప్రయోజకులు ఎత్పన్నం అవుతారన్న ఆలోచనతో.. మహా గురుకులం అభివృద్ధికి నిరంతరం శ్రమించారన్నారు. ఆయనతో పాటు ఆర్డీవో, అధికారుల కృషీ ఫలితమే.. ఈ మహా గూరుకులం పరిపూర్ణతకు నిదర్శనం అని ప్రశంసించారు.అందరి సమిష్టి కృషితోనే.. మహా గురుకులం లాంటి ఆదర్శనీయ భవనాలు మన ముందు గొప్ప విద్యాలయాలుగా ఎదుగుతాయన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో ఈ మహా గురుకులం జిల్లాలోనే అత్యుత్తమ ఫలితాలను అందిస్తోందని, అలాగే 2027 విద్య సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమమైన ఫలితాలను అందివ్వాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఈ మహా గురుకులం జిల్లా కీర్తిని రాష్ట్ర స్థాయిలో రెపరిప లాడించే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. 2016 లో ఈ గురుకులం ప్రాజెక్టు నిర్మాణానికి సంబందించి అనుమతులు, టెండర్లు కూడా పూర్తి చేసి.. రూ. 21 కోట్ల వ్యయంతో మహా గురుకులం నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు. సంబందిత పనులను ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందన్నారు. కానీ గత ప్రభుత్వంలో మిగిలిన పెండింగ్ పనులను పూర్తి చేయడంలో అలసత్వం వహించిందన్నారు. ప్రస్తుతం జిల్లా కలెక్టర్ వారి ప్రత్యేక చొరవతో రెండు వారాల్లోనే పెండింగ్ లో ఉన్న ఫర్నిచర్, కిచెన్ సామగ్రి, కంప్యూటర్స్ తదితర వస్తువులను సమకూర్చడం జరిగిందన్నారు. అంతేకాకుండా.. తాజాగా రూ.1.23 కోట్ల వ్యయంతో రోడ్లు, ప్లే గ్రౌండ్, సుందరీకరణ పనులను పూర్తి చేయడంనారిగిందన్నారు. అడ్మిషన్లు పూర్తయ్యేలోపు అన్ని రకాల సిద్ధం చేయాలని సంబందిత అధికారులను అదేశించారు.మైదుకురు నియోజకవర్గ అభివృద్ధి కోసం.. జిల్లా కలెక్టర్ వారు ఎంతో సహాయ సహకారాలు అందించారని.. అందుకు ప్రజల తరపున, తన.తరుపున ధన్యవాదాలు తెలుపుకుంటు న్నామన న్నారు. మైదుకూరు నియోజకవర్గంలోని 5 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడంలో, అలగానూరు రిజర్వాయర్ కోసం రూ.36 కోట్లను మంజూరు చేయడం జరుగుతుందని హామీ ఇవ్వడంలో, బి.మఠం దేవస్థానాన్ని అభివృద్ధి చేసేందుకు రూ. 6 కోట్ల విడుదలకు హామీ ఇవ్వడంతో, మహా గురుకులం పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను మంజూరు చేయడంలో, అలాగే బీ.మఠంలో కబ్జాకు గురైన 10 ఎకరాల స్మశాన భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడంలో.. ప్రత్యేక శ్రద్ధ వహించిన ఘనత జిల్లా కలెక్టర్ గారికే దక్కుతుందన్నారు. ఈ విద్యాలయాన్ని కాపాడుకునే బాధ్యత మన చేతుల్లోనే ఉందన్నారు. అలాగే.. నియోజకవర్గానికే కాకుండా జిల్లాకే తలమానికంగా రూపు దిద్దుకోనున్న.. జవహర్ నవోదయ విద్యాలయాన్ని నిర్మించేందుకు పలుగురాళ్ల పల్లె రెవెన్యూ భూమిలో 30 ఎకరాల భూమిని కేటాయించడం గర్వించదగ్గ విషయం అన్నారు.

లి లిజిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ... సమాజంలో అన్నింటికీ మూలం ఒక్క విద్యనే అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలన్నారు. ఒక్క పాఠశాల ఎంతో మంది ప్రయోజకులను తీర్చిదిద్దుతుందన్నారు. నేటి విద్యార్థి.. భవిష్యత్తులో ఒక ఉన్నత అధికారిగానో, ఒక రాజకీయవేత్తగానో, ఒక శాస్త్రవేతగానో.. ప్రజలకు సేవ చేయవచ్చన్నారు. విద్యాలయాలు దేశ అభివృద్ధికి మూలాల అనే విషయాన్ని కూడా గుర్తు పెట్టుకుని.. భవిష్య త్వరలో కూడా విలువలతో కూడిన విద్యను అందించే పాఠశాలలను నెలకొల్పాలని, ఉన్న పాఠశాలలను కాపాడాలని తెలిపారు. ఇలాంటి ప్రభుత్వ పాఠశాలలో చదివిన మేము.. మీ ముందు అధికార హొదాలో ఉన్నామనంటే.. క్రమశిక్షణ, ఉపాధ్యాయుల పట్ల గౌరవం, ఉన్నత ఆశయంతో చదవడం వల్లనే సాధ్యం అయ్యాయన్నారు.

ప్రతి ఒక్కరు ఒక లక్ష్యంతో చదవాలన్నారు.గురుకుల విద్యాలయాల జిల్లా కో.ఆర్డినెటర్ ఉషశ్రీ మాట్లాడుతూ.. ఒక గ్రామానికి బడి, గుడి ఉంటే ఆ గ్రామం ఆధ్యాత్మికంగా, వివేకవంతంగా అభివృద్ధి చెందడంతో పాటు.. ఆ ప్రాంత విద్యార్థులు, మంచి విలువలతో కూడిన విద్యతో పాటు.. అక్కడి ప్రజలకు సంస్కృతీ సంప్రదాయాలు అలవాడుతాయన్నారు. ఒక దేశం అభివృద్ధి కోరేవారు ఎవరైనా.. ప్రతి గ్రామంలో ఒక బడిని స్థాపించేందుకు ముందుకురావాలన్నారు.



## 80 వేల ఎల్ఓసిని అందజేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ఉదయం న్యూస్ వనపర్తి

ఎదుల మండలం చెన్నారం గ్రామానికి చెందిన మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భార్య చెలివిల్ల సుమతమ్మ W/O బాస్కర్ రెడ్డిమోకాళ్ళ చేత్ర సికిత్స కొరకు వనపర్తి ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంలో ఎమ్మెల్యే తూడి మెఘ రెడ్డి ని అడిగిన వెంటనే తక్షణమే 80000 ఎల్ ఓ సి ని అందజేసిన ఎమ్మెల్యే మేఘాన్న కు భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు

కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుంటి సురేందర్ బందెల రవీందర్ రెడ్డి పాల్గొన్నారు

## సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి...

కొలిమిగుండ్ల జులై 2 (ఉదయం న్యూస్):



కోయిలకుంట్ల మండలంలోని గుల్లదుర్తి గ్రామంలో బుధవారం నాడు రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటించారు. గ్రామానికి చేరుకున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి స్థానిక టిడిపి నాయకులు ప్రజలు కలిసి పూలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో 7 లక్షల రూపాయలతో నిర్మించిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను, మరియు సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రజలకు వివరించారు. గత వైసిపి ప్రభుత్వం కంటే ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామ టిడిపి నాయకులు , కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హంద్రీ-నీవా ప్రధాన కాలువకు గుండ్లకొండ దగ్గర సబ్-కెనాల్ ఏర్పాటు చేయాలి.

ఉదయం న్యూస్ :దేవనకొండ జులై 2



హంద్రీ-నీవా ప్రధాన కాలువ కు గుండ్లకొండ దగ్గర సబ్ కెనాల్ ఏర్పాటు చేసి గుండ్లకొండ, కె.వెంకటాపురం,మాదాపురం, గుడిమిరాల, బంటుపల్లి, బండపల్లి, బేతపల్లి, చెల్లెల చెల్లెల,పి. కోటకొండ మీదుగా మాచాపురం చెరువుకు నీళ్లు మళ్లించాలని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కె.మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల కార్యదర్శి ఎమ్. నరసరావు లు తహసీల్దార్ ను కోరారు. బుధవారం దేవనకొండ తహశీల్దార్ కు ఏపీ రైతు సంఘం,సీపీఐ ఆధ్వర్యంలో హంద్రీ-నీవా పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు, రైతులు కలిసి సాగునీటి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దేవనకొండ మండలంలో హంద్రీ-నీవా ప్రధాన కాలువ ద్వారా దాదాపు 46 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాల్సిన లక్ష్యం ప్రభుత్వం పై ఉందన్నారు. ఇప్పటివరకు హంద్రీ-నీవా ద్వారా మండలంలో కొన్ని గ్రామాల రైతులకు మాత్రమే సాగునీరు అందుతుందన్నారు. దాదాపు 75% గ్రామాల రైతాంగానికి ఇప్పటివరకు హంద్రీ-నీవా ద్వారా సాగునీరు అందడం లేదన్నారు. ప్రధానంగా హంద్రీ-నీవా ప్రధాన కాలువకు గుండ్లకొండ దగ్గర సబ్ కెనాల్ ఏర్పాటు చేసి గుడిమిరాళ్ల, కె.వెంకటాపురం, మాదాపురం, బంటుపల్లి, చెల్లెలచెలిమల, బేతపల్లి,బండపల్లి, పి.కోటకొండ మీదుగా మాచాపురం చెరువుకు హంద్రీ-నీవా ప్రధాన కాలువ ద్వారా సాగునీరు మళ్లించాలని గతంలో అనేకమార్లు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరినప్పటికీ చర్యలు తీసుకోలేదన్నారు. కావున దేవనకొండ మండలం పై ప్రత్యేక దృష్టి సారించి కర్నూలు జిల్లాలోనే అత్యధికంగా హంద్రీ-నీవా నీటిని ఉపయోగించుకుంటున్న మండలం దేవనకొండ మండలం అయితే మిగులు గ్రామాలకు హంద్రీ-నీవా ద్వారా సాగునీరు కేటాయించాలని కోరారు. ప్రధానంగా హంద్రీ-నీవా ప్రధాన కాలువకు “గుండ్లకొండ దగ్గర సబ్ కెనాల్ ఏర్పాటు చేసి పి.కోటకొండ మీదుగా మాచాపురం చెరువుకు” నీళ్లు మళ్లించాలన్నారు. హంద్రీ-నీవా ప్రధాన కాలువ ద్వారా మండలంలోని రైతుల “పంట పొలాలకు పిల్ల కాలువల” నిర్మాణం చేపట్టాలన్నారు. ఇప్పటివరకు హంద్రీ-నీవా సాగునీటికి నోచుకోని “మిగులు గ్రామాలకు” సాగునీరు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బజారి,కోమేష్,

ఆంజనేయులు,భాస్కర్, వీరాంజనేయులు,సుబ్బయ్య శెట్టి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది రా

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి




మైదుకూరు వ్యవసాయ డివిజన్ పరిధిలోని యస్.మైదుకూరు మండలంలోని వనిపెంట రైతు సేవా కేంద్రం పరిధిలోని వనిపెంట , పోతిరెడ్డిపల్లి లో గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ. ఈ.బాల గంగాధర్ రెడ్డి ,కే వి కె శాస్త్రవేత్త ఫిరోజ్ హుస్సేన్ పాల్గొనడం జరిగింది. రైతు సేవా కేంద్రం సహాయకులు హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పాల్గొని రైతులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అన్నదాత సుఖీభవ పథకం అమలు గురించి వివరించడం జరిగింది.లూజు విత్తనాలను రైతులు ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదు అని తెలిపారు.జింక్ సల్ఫేట్, జిప్సం 50% సబ్సిడీపై పంపిణీ చేయడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే వచ్చే ఖరీఫ్ సీజన్ కి సంబందించి అందరు పంటలు వేసిన తర్వాత మీ యొక్క %=ాఖ% లో పంట నమోదు తప్పనిసారిగా చేయించుకోమని రైతులకు సూచించారు . మరియు ఇతర పథకాల గురించి రైతు సేవా కేంద్రం అందించే సేవలు గురించి వివరించారు వరి నారు నాటుట కు వారం రోజుల ముందు సెంటు విస్తీర్ణముకు 160 గ్రాములు చొప్పున కార్బోఫురాన్ గుళికలు వేసుకోవాలి. రసం పీల్చు పురుగులు, ఉల్లికోడు, కాండం తొలుచు పురుగు నివారణ జరుగుతుంది..అలాగే కాలి బాటలు,నారు కొసలు తుంచి నాటడం, గట్ల వెడల్పు పెంపు, జింక్,పొటాష్ వాడకం, నత్రజని సమతుల వాడకం వంటి అంశాలపై రైతులకు వివరించడం జరిగింది. అలాగే.80% సబ్సిడీ పై కిసాన్ డ్రోన్ పంపిణీ వంటి ప్రయోజనాలు వివరించడం జరిగింది. కె వి కే, %ఖఎఖ% శాస్త్రవేత్త ఫిరోజ్ హుస్సేన్ మాట్లాడుతూ అరటి, పసుపు పంటల్లో వచ్చే చీడపీడల గురించి వాటి నివారణ చర్యలు గురించి వివరించారు, పకృతి వ్యవసాయ సిబ్బంది ద్రవ జీవామృతం తయారు చేసుకునే విధానాన్ని డెమో ద్వారా చూపించడం జరిగింది

## సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం



లోక కల్యాణం కోసం దేవస్థానం వారు బుధవారం రోజు ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది.కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. బుధవారం ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం,గంధోదకం, పుష్పోదకం,కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది.కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు. చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## పొలంపిలుస్తోంది

ఉదయం న్యూస్ చాగలమర్రి



ఈ రోజు చాగలమర్రి మండలంలోని చాగలమర్రి మరియు మద్దూరు గ్రామాలలో స్థానిక మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి మరియు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి హేమ సుందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.ఆర్.సి ఎ.ఒ హేమ సుందర్ రెడ్డి గారు మాట్లాడుతూ మొక్కజొన్న, మినుము పంటలలో తీసుకోవలసిన సమగ్ర కలుపు యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం గురించి వివరించడం జరిగింది.అదే విధంగా మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు తీవ్ర నష్టం కలిగిస్తునందున సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితేనే ఫలితం ఉంటుందని ముఖ్యంగా పంట మొదటి 45-50రోజులు కత్తెర పురుగును నివారించ గలిగినప్పుడు అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. మినుములో పల్లాకు తెగులు కలుపు మొక్కల ద్వారా వ్యాప్తిచెందే వైరస్ ద్వారా సంక్రమిస్తుంది కనుక వీలైనంత వరకు కలుపు నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎ.ఒ రంగ నేతాజి గారు మాట్లాడుతూ అన్నదాతా సుఖిభవ ఈ కే.వై.సి చెయించుకోని రైతులు త్వరగ పూర్తి చేసుకోవాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఇతర రైతులు పాల్గొన్నారు.

# నటి వాసుకికి పవన్ సాయం

2లక్షల ఆర్థిక సాయం అందచేత



అమరావతి: డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ మరోమారు పెద్ద మనసు చాటుకున్నారు. 'పాకీజా'గా తెలుగు ప్రేక్షకులకు నవ్వులు పంచిన నటి వాసుకికి ఆర్థిక సాయం అందించారు. సొంతంగా 2లక్షలను అందించారు. ఒకప్పుడు తెలుగులో వైవిధ్యమైన పాత్రలతో అలరించిన ఆమె ప్రస్తుతం ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఇటీవల ఆమె విడుదల చేసిన వీడియో చూసి, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పందించారు. పాకీజా దీనస్థితి ఆయన దృష్టికి రావడంతో మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయానికి పిలిపించి రూ.2లక్షలు తక్షణ ఆర్థిక సాయం చేశారు. ఈ మొత్తాన్ని శాసన మండలిలో ప్రభుత్వ విప్ పి. హరిప్రసాద్, పి.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ వాసుకికి అందజేశారు. తన దుస్థితి తెలిసి ఆర్థికసాయం చేసిన పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞత చెబుతూ, ఆమె భావోద్వేగానికి గురయ్యారు.

ఇటీవల వాసుకి ఓ వీడియోను విడుదల చేశారు. తాను పూట గడవక దీనస్థితిలో ఉన్నట్లు అందులో తెలిపారు. 'నేను హాస్య నటి పాకీజా. ఏపీ సీఎం, డిప్యూటీ సీఎంలకు నా నమస్కారాలు. నేను చాలా కష్టాల్లో ఉన్నా. మూడేళ్లుగా షూటింగ్స్ లేక ఇబ్బంది పడుతున్నా. ఇండస్ట్రీలో అవకాశాలు లేకపోవడంతో నా సొంత ఊరు కారైకుడికి వచ్చేశా. ఏదైనా సాయం చేస్తారేమోనని సీఎంను కలవడానికి నేను రెండుసార్లు విజయవాడ వచ్చా. కానీ, కలవడం

చాలా కష్టమైంది. ఆ తర్వాత డిప్యూటీ సీఎంను కలవాలని ప్రయత్నించినా కలవలేకపోయానని పేర్కొంది. తమిళనాడులో నాకు ఆధార్ ఉంది. దీని ఆధారంగా ఏపీలో నెల నెలా పెన్షన్ వచ్చేట్లు ఏదైనా సాయం చేయండి. మీ కాళ్లు పట్టుకుని వేడుకుంటాను. భర్త, పిల్లలు ఎవరూ లేరు. అనాథగా ఉంటున్నా. గతంలో చిరంజీవి గారు, నాగబాబు గారు సాయం చేశారు. ఇప్పుడు ఏపీ సీఎం చంద్రబాబు గారు, పవన్ గారు దయచేసి నన్ను ఆదుకోవాలి. నాకు కనీసం పెన్షన్ అందేలా చేయండి' అని వాసుకి కోరారు. ఆమె మాటలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఆయన తక్షణం రూ.2లక్షలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం వాసుకి మాట్లాడుతూ.. 'తమిళనాడులో ఎవరూ నన్ను పట్టించుకోలేదు. తమ్ముడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు నా స్థితి గురించి చెప్పగానే రూ.2లక్షలు ఆర్థిక సాయం చేశారు. ఆయనది గొప్ప మనసు. చిరంజీవి అన్నయ్య, నాగబాబు అన్నయ్య సహా మెగా కుటుంబం చాలాసార్లు నన్ను ఆదుకుంది. వదినమ్మ ఇచ్చిన చీరలు కట్టుకుని బతుకుతున్నా. ఇప్పుడు ఆర్థికసాయం చేసి, 'మేమున్నాం' అన్నారు. చాలా సంతోషంగా ఉందని అన్నారు.

# కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

**మూడేళ్లకే అది కాస్తా కూలేశ్వరంగా మారింది**

**నీళ్లు ఫామ్ హౌజ్‌కు.. నిధులు కెసిఆర్‌కు**

**నిజామాబాద్ సభలో మంత్రి సీతక్క ఘాటు విమర్శలు**



నిజామాబాద్: బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన మూడేళ్లకే కాళేశ్వరం కూలేశ్వరంగా మారిందని ఇంఛార్జీ మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. కేవలం కమిషన్ల కోసం కట్టిన ప్రాజెక్ట్ గురించి గొప్పలు చెప్పుకోవడం బిఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందన్నారు. మంగళవారం నిజామాబాద్, జహీరాబాద్ పార్లమెంట్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని నాశనం చేసిందని దుయ్యబట్టారు. 2014 తెలంగాణ నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ నిధులు, నియామకాలు అని చెప్పి నిధులన్నింటిని కెసిఆర్ కుటుంబసభ్యులు నీళ్లన్నీ ఫాంహౌస్ లోకి తరలించారని ఆరోపించారు. వరి వేస్తే రైతులకు ఉరి పడ్డట్టేనని అన్నారని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పండించిన రైతులకు రూ 500 బోనస్ ఇస్తుందని ప్రశంసించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలోని పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని, అలాగే 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇళ్లకు కరెంట్ ఇస్తోందని కొనియాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేవలం పదేళ్లలో కేవలం 60 వేల ఇళ్లు మాత్రమే మంజూరు చేసిందని, అందులో సగానికి పైగా బిల్లులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజల్లోకి వెళ్లే విధంగా ప్రతికార్యకర్త కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రూపు రాజకీయాలు పక్కన పెట్టి పార్టీ కోసం పనిచేయాలని తెలిపారు. గ్రూపు రాజకీయాలతో పార్టీ స్థాయి తగ్గిపోతుందని కార్యకర్తలు, నాయకులను హెచ్చరించారు. ఈ నెల 4 వ తేదిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నూతన పిసిసి నియామకం తర్వాత మొదటి సారిగా రాష్ట్రానికి వస్తున్నారని తెలిపారు. అందుకు ప్రతి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు రావాలని పిలుపు ఇచ్చారు. ఆ రోజు ప్రతి కాంగ్రెస్ నాయకులకు, పార్టీ దిశ నిర్దేశర చేస్తారని తెలిపారు. అందుకే ప్రతి నియోజక వర్గ ఇంఛార్జ్‌లు తమ పరిధి గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, కార్పొరేషన్ ఛైర్మన్లు సురేశ్ షెట్కార్, సుదర్శన్ రెడ్డి, జీవన్ రెడ్డి, భూపతిరెడ్డి, ఈరవత్రి అనిల్, మదన్ మోహన్, లక్ష్మీ కాంతారావు, సంజయ్, బల్మూరి వెంకట్, వీరం బొజ్జ, బండి రవి తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌కు వస్తున్నా ఆదరణతో బాబుకు భయం

వైకాపా నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్

నెల్లూరు:వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి కు వస్తున్న ఆదరణ చూసి ఎపి సిఎం చంద్రబాబు నాయుడుకు భయం పట్టుకుందని వైసిపి మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తెలిపారు. చంద్రబాబుపై నెల్లూరులో నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సొంత మామపై చెప్పులు వేయించిన వ్యక్తి చంద్రబాబు అని వెన్నుపోటు పొడిచి టిడిపిని లాక్కున్న దుర్మార్గుడు అని ధ్వజమెత్తారు. జగన్ హయాంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సభలను ఎవరైనా అడ్డుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఎన్ని ఆంక్షలు పెట్టినా సింహం రావడం పక్కా అని అన్నారు. సింహపురి సింహాల (ఒతినీనిబ ఘాతిపరజూబీసతి) ముందు చంద్రబాబు కుట్రలు సాగవు అని ఎపి ప్రభుత్వం ఆంక్షలే బాబు పతనానికి సంకేతాలు కాబోతున్నాయని నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి హెచ్చరించారు.

## 76వసంతంలోకి వెంకయ్యనాయుడు
### శుభాకాంలు తెలిపిన చంద్రబాబు

అమరావతి:ఏ హోదాలో ఉన్నా ప్రజాసేవే పరమావధిగా భావించడం వెంకయ్య నాయుడి ప్రత్యేకత అని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశంసించారు. విశిష్ట వ్యక్తిత్వమే వెంకయ్యకు రాజకీయాల్లో ప్రత్యేకతను తెచ్చి పెట్టిందన్నారు. 76వ వసంతంలోకి అడుగు పెట్టిన మాజీ ఉపరాష్ట్రపతి

వెంకయ్యనాయుడికి చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లో ప్రవేశించి దేశ అత్యున్నత స్థానానికి చేరిన అరుదైన వ్యక్తి అని కొనియాడారు. వెంకయ్య మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని, మరింతగా ప్రజాసేవ చేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు ఎక్స్‌లో సీఎం తెలిపారు.

# బీఆర్ఎస్ గురించి తెలుసుకుని మాట్లాడాలి

**ప్రజలు మరోమారు కెసిఆర్ పాలన కోరుకుంటున్నారు**

**బిజెపి కొత్త అధ్యక్షుడికి మాజీ స్పీకర్ మధుసూధనరావు చురక**

హైదరాబాద్:బీఆర్ఎస్ పార్టీని ప్రజలు మర్చిపోయారనే బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడు మధుసూధనాచారి తెలిపారు. ఆయనకు రాజకీయలా పట్ల అవగహన లేదని అర్థం అవుతుంది.. అతడి మాటలతో ప్రజల్లో కొత్త ఉత్సాహం నింపాలి అన్నారు. బీజేపీ బీసీని అధ్యక్షుడు చేస్తారని అన్నారు.. జాక్ పాట్ లాగా రాష్ట్ర అధ్యక్షుడు అయ్యాడు రామచందర్ రావు.. ఇక, ఆయన అడుగు పెట్టగానే రాజా సింగ్

కమలం పార్టీకి రాజీనామా చేశారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ని తక్కువ చేసి మాట్లాడినంత మాత్రన మా పార్టీని తక్కువ చేసినట్లు కాదు.. దేశంలో గతం కంటే బీజేపీ స్థానాలు తక్కువ వచ్చాయి.. కానీ, తెలంగాణ సీట్లు పెరుగాయని మాజీ స్పీకర్ మధుసూదన చారి వెల్లడించారు.

ఇక, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏం చేస్తున్నారని బీజేపీని నమ్ముతారు అని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనాచారి చెప్పుకొచ్చారు. మాటలల్లో అనేకం చెప్పి, పనుల్లో మోసం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ పాలన జరుగుతుంది.. తెలంగాణ ప్రజల యొక్క ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ ఒక్కటే పని చేస్తుంది.. శాసనసభ ఎన్నికల్లో ఎంఐఎంతో బీజేపీ పోటీ పడుతూ ఉంటుంది అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం అనేది అర్థం పర్థం లేని మాటలు.. ఇక, ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా మాటల్లో తెలంగాణలో దోపిడీ కొనసాగితుందని తెలుస్తుంది.. మా పార్టీని బాద్నాం చేయడానికి ఈ రెండు పార్టీలు ఒకటవ్వలని చూస్తున్నాయి.. తెలంగాణ ప్రజలకు రాజకీయ పార్టీలపై స్పష్టమైన అవగాహన ఉంది.. రెండు పార్టీలు తెలంగాణ ప్రయోజనాలను చక్కదిద్దలేదు.. కేసీఆర్ పాలన పునరావృతం కావాలని ప్రజలు అంటున్నారు.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు తెలంగాణలో లేదని మధుసూధనాచారి తేల్చి చెప్పారు.

# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు

**దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తాం**

**రెవెన్యూ అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి**



హైదరాబాద్: తెలంగాణలో భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన ఉంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. అన్నింటినీ పరిశీలించి పరిష్కరిస్తామని అన్నారు. మంగళవారం రెవెన్యూ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ఏప్రిల్ 17 నుంచి జూన్ 20 వరకు దశల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించినట్లు వివరించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులు, వాటిని భూభారతి పోర్టల్‌లో నమోదు పక్రియ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హమైన వాటిని పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై సరైన విచారణ జరపాలని, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని మంత్రి సూచించారు. అవసరమైన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలన్నింటినీ ఒకే డాక్యుమెంట్‌గా భూభారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులను ఎందుకు తిరస్కరించాల్సి వచ్చిందో

వివరాలను రాతపూర్వకంగా దరఖాస్తుదారులకు పంపాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 594 మండలాల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహించి తద్వారా వచ్చిన 8,27,230 దరఖాస్తుల్లో ఇప్పటి వరకు 7,98,528 దరఖాస్తుల డేటాను భూభారతి పోర్టల్‌లో నమోదు చేసినట్లు మంత్రి వివరించారు. మిగిలిన వాటిని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.

సర్వే నంబర్లలో లోపాలు పీపీబీ, ఆర్వోఆర్, నాలా, ఆర్ఎస్ఆర్ సవరణ, అప్పీల్స్, కోర్టు కేసులు, పోడు భూములు తదితర 30 రకాల భూ సమస్యలకు చెందిన 8.27 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# బెదరించి నాపైనా అత్యాచారం

మోనోజిత్ మిశ్రాపై మరో యువతి సంచలన ఆరోపణలు



**కోల్‌కతా:** బెంగాల్ రాజధాని కోల్‌కతాలో లా స్టూడెంట్‌పై గ్యాంగ్ రేప్ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగానే.. ఈ కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న మోనోజిత్ మిశ్రాపై మరో యువతి సంచలన ఆరోపణలు చేసింది. మోనోజిత్ మిశ్రా తనను కూడా బెదిరించి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆరోపించింది. రెండేళ్ల క్రితం ఓ పని మీద కాలేజ్‌కు వెళ్తే బెదిరించి తనపై దాడి చేసి లైంగికంగా వేధించాడని తెలిపింది. ఈ విషయం బయటకు చెబితే నా తల్లిదండ్రులు, సోదరిని చంపేస్తానని బెదిరించడంతో ఇన్నాళ్లు ఎవరికీ విషయం చెప్పలేదని బాధితురాలు తెలిపింది. పోలీసులను సంప్రదించడానికి తనకు భయం వేస్తోందని వాపోయింది. తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే, కళాశాల బోర్డు అధ్యక్షుడు అశోక్ కుమార్ దేబ్ అతనికి అండగా ఉన్నాడని.. మిశ్రాకు ఉన్న రాజకీయ సంబంధాల వల్లే ఈ ఘటనపై తాను అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేయలేదని చెప్పింది.

మిశ్రాపై గతంలో అనేక పోలీసు ఫిర్యాదులు నమోదైనప్పటికీ అతని రాజకీయ ప్రభావం వల్ల పోలీసులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితురాలు ఆరోపించింది. తనే కాకుండా దాదాపు 15 మంది విద్యార్థినులు మోనోజిత్ మిశ్రా చేతిలో బలైపోయారని యువతి సంచలన ఆరోపణలు చేసింది. మోనోజిత్ మిశ్రా బ్యాచ్‌మేట్స్ కూడా అతనిపై ఇవే తరహా వ్యాఖ్యలు చేశారు. అతడు ఎప్పుడు ఇతరులను ఇబ్బందులకు గురరి చేసేవాడని తెలిపారు. కళాశాల క్యాంపస్‌లో యువతులను వేధించేవాడని ఆరోపించారు. 2025 జూన్ 28న సౌత్ కలకత్తా లా కాలేజీకి చెందిన ఒక మహిళా విద్యార్థినిపై అత్యాచారం చేశాడనే ఆరోపణలపై మోనోజిత్ మిశ్రాతో పాటు మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. మిశ్రా గతంలో

తనకు పెళ్లి ప్రపోజ్ చేస్తే..

తాను తిరస్కరించానని.. దీంతో ఇద్దరు విద్యార్థులు చూస్తుండగానే తనపై అత్యాచారం చేశాడని బాధితురాలి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# పాశమైలారం ఘటన దురదృష్టకరం



**ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి**

**సహాయక చర్యలు పరిశీలించి బాధితులకు పరామర్శ**


సంగారెడ్డి: పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమలో పేలుడు ఘటన చాలా దురదృష్టకరమైన సంఘటన అని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు 48 మంది మృతదేహాలు సంఘటన స్థలంలో లభ్యమయ్యాయని చెప్పారు. ఇంకా 11 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉందన్నారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి తెలిపారు. మంగళవారం సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారంలో ఘటన స్థలాన్ని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కొత్త అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావుతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సంస్థ ఫార్మా కంపెనీలకు రా మెటీరియల్ అందిస్తుందన్నారు. గతంలో సైతం ఒక పరిశ్రమలో షార్ట్ సర్క్యూట్ కారణంగా 11 మంది చనిపోయారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఉన్నతాధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేయాల్సి ఉందని ప్రభుత్వానికి ఆయన సూచించారు. పరిశ్రమల్లో తనిఖీలు, లంచాల కోసం జరుగుతున్నాయా..? లేక నామ్ కే వాస్తే ప్రకారం జరుగుతున్నాయా..? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. పొట్ట కూటి కోసం వచ్చి.. ఇలా ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంతో 46 మంది చనిపోవటం చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. సిగాచి సంస్థలకు

ఈ ఘటనలో మృతి చెందిన వారి జాబితా వచ్చిన తర్వాత ఆ యా రాష్ట్రాల వారికి తమ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆచూకీ తెలియకుండా పోయిన వారి కోసం త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పరిశ్రమల ప్రాంతంలో కచ్చితంగా అంబులెన్స్ ఉండే విధానం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఆ క్రమంలో కేంద్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహకరిస్తామని స్పష్టం చేశారు. శిథిలాల కింద మృతదేహాల కోసం పోలీస్ జాగిలాలను వినియోగించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. చనిపోయిన కుటుంబ సభ్యులు సొంత రాష్ట్రాలకు వెళ్లిపోతానంటే వారికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఇది రాజకీయాలు చేసే సమయం కాదంటూ విలేకర్లు అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కాస్తా ఘాటుగా సమాధానమిచ్చారు.

## అధికారుల నిర్లక్ష్యం వల్లనే పాశమైలారం దుర్ఘటన

**బాధిత కుటుంబాలకు కోటి పిరహారం చెల్లించాలి**

**సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ**



హైదరాబాద్: సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు సమీపంలోని పాశమైలారంలో జరిగిన పేలుడులో సుమారు 40 మందికి పైగా మృతి చెందారు. ఈ ఘటనపై సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ స్పందించారు. ఈ సందర్భంగా పటాన్ చెరువు కెమికల్ ఫ్యాక్టరీలో మృతులకు కోటి రూపాయల పరిహారం చెల్లించాలి అని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తనిఖీ విభాగాలు సరిగ్గా పని చేయక పోవడం వల్ల

ప్రమాదం జరిగింది అని ఆరోపించారు. ఫ్యాక్టరీ యాజమాన్యం భద్రతా ప్రమాణాలు పాటించక పోవడంతో పాటు నిర్లక్ష్య ధోరణి వల్ల ప్రమాదం చోటు చేసుకుంది.. ఇది ఫ్యాక్టరీ యాజమాన్యం జరిపిన హత్య.. రాష్ట్రంలో ఉన్న కెమికల్ ఫ్యాక్టరీలపై తనిఖీ విభాగాలను ఏర్పాటు చేయాలని సీపీఐ నారాయణ కోరారు.

ఖీ!జీట ంబెనీ: ఏజీతి ఘాతజీనీజీస: అందుకే పాక్ పహల్గామ్ దాడి చేసింది.. ట్రంప్ వాదన అంతా తప్పు.అలాగే, ఏపీ సీఎం చంద్రబాబుకు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ లేఖ రాశారు. మదనపల్లి హార్సిలీ హిల్స్ రామ్ దేవ్ బాబాకు అప్పగించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. అది పతంజలి కాదు అనైతిక పతంజలి అంటూ విమర్శలు గుప్పించారు. కార్పొరేట్లకు మించిన కార్పొరేట్ రామ్ దేవ్ బాబా.. కార్పొరేట్ ముసుగులో ఉన్న దొంగ బాబాకు హార్సిలీ హిల్స్ ను రామ్ దేవ్ బాబాకు ఇవ్వడం సరైన నిర్ణయం కాదన్నారు. టూరిజం, యోగా అభివృద్ధికి ఇస్తున్నారనడం సరికాదు.. జిడ్డు కృష్ణమూర్తి ఫౌండేషన్ కి ఇచ్చి ఉంటే బాగుండేది అన్నారు. మదనపల్లి హార్సిలీ హిల్స్ రామ్ దేవ్ బాబుకు ఇవ్వడాన్ని సీపీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది.. బాబా రామ్ దేవ్ ను ఏపీకి రానివ్వమని కె. నారాయణ తేల్చి చెప్పారు.

## నగరంలో జోరువానతో రోడ్లన్నీ జలమయం
### ట్రాఫిక్ చిక్కుల్లో పడ్డ వాహనదారులు



హైదరాబాద్: నగరంలో మరోసారి వర్షం బీభత్సం సృష్టిస్తుంది. నగరంలోని పలు ప్రాంతాల్లో అకస్మాత్తుగా కుండపోత వర్షాలు కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ముఖ్యంగా జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్ నగర్, కూకట్‌పల్లి, ఎల్బీ నగర్, మియాపూర్, అమీర్‌పేట, టోలిచౌకి, బీరంగూడ, పటాన్ చెరువు, బీహెచ్ఈఎల్, షేక్ పేట్, మెహిదీపట్నం, లంగర్ హౌస్, కోఠి, గచ్చిబౌలి, అత్తాపూర్ లాంటి ప్రాంతాల్లో వర్షానికి ట్రాఫిక్ తీవ్రంగా స్తంభించిపోయింది. అయితే, వర్షం కురవడంతో ఐటీ కారిడార్ లోని ఉద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపైకి వరద నీరు వచ్చి చేరడంతో లోతట్టు ప్రాంతాలు మునిగిపోయింది. రోడ్లపైకి నీరు రావడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వర్షానికి వాహనాలు స్లోగా ముందుకు కదలడంతో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. మరి కొన్ని గంటల్లో తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే, జీహెచ్ఎంసీ టాస్క్‌ఫోర్స్, డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్‌లు రంగంలోకి దిగాయి.

## అమెరికాలో మరో తెలుగు విద్యార్థి ఆత్మహత్య..



ఉన్నత చదువుల కోసమని ఖండాలు దాటి విదేశాలకు వెళుతున్న విద్యార్థులు చాలా మంది.. తాము అనుకున్న లక్ష్యాలను చేరుతూ కన్నవారికి పుట్టిన ఊరికి గర్వకారణంగా నిలుస్తున్నారు. అయితే.. కొంతమంది విద్యార్థులు మాత్రం రకరకాల కారణాలతో ప్రాణాలు కోల్పోతున్నారు. ఆయా దేశాల్లో దుండగులు జరిపే కాల్పులకు కొంతమంది అమాయక విద్యార్థులు బలవుతుంటే.. మరికొందరు హత్యలకు గురవుతున్నారు. ఇంకొంత మంది రకరకాల భయాలతో దేశం కాని దేశంలో ఆత్మహత్యలు చేసుకుని ప్రాణాలు తీసుకుంటూ.. కన్నవారికి కడుపుకోత మిగులుస్తున్నారు. ఈ క్రమంలో మరో తెలుగు విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు.

ఉన్నత విద్యాభ్యాసం కోసం అమెరికాలోని న్యూయార్క్‌కు వెళ్లిన సాయికుమార్ రెడ్డి అనే తెలుగు విద్యార్థి.. ఆత్మహత్య చేసుకున్నాడు. అటు చదువుకుంటూనే.. న్యూయార్క్‌లో పార్ట్‌టైమ్ జాబ్ చేస్తూ స్నేహితులతో కలిసి ఉంటున్నాడు సాయికుమార్. అయితే.. ఇటీవల ఫెడరల్ అధికారుల తనిఖీల్లో భాగంగా సాయి కుమార్ రెడ్డి పాస్‌పోర్ట్‌ను సీజ్ చేశారు. దీంతో.. ఆందోళనకు గురైన యువకుడు తనను ఏం చేస్తారో.. ఇంటికి వెళ్లలేనేమో.. అన్న భయంతో కఠిన నిర్ణయం తీసుకుంది. క్షణికావేశంలో తాను పార్ట్ జాబ్ చేస్తున్న ఆఫీసులోనే సూసైడ్ చేసుకున్నాడు.

సాయికుమార్ ఆత్మహత్య గురించి కుటుంబ సభ్యులకు కూడా సమాచారం అందకపోవటంతో.. సాయికుమార్‌తో ఉంటున్న స్నేహితులు అమెరికా నుంచి తెలుగు మీడియా ఛానళ్లకు సమాచారం అందించారు. తమ దగ్గర సాయికుమార్ కుటుంబ సభ్యుల వివరాలు లేకపోవడంతో ఆత్మహత్య విషయం వారికి చేరవేయలేకపోయినట్టు చెబుతున్నారు.

డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత.. అమెరికాలోకి వచ్చిన అక్రమ వలసదారుల పట్ల తీసుకుంటున్న కఠిన నిర్ణయాలు సర్వత్రా చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే.. అక్రమవలసదారులను దారుణంగా సంకెళ్లేసి స్వదేశాలకు పంపిస్తున్న ఘటనలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఈ క్రమంలోనే.. 2 రోజుల క్రితం అమెరికా నుంచి వంద మందికిపైగా భారతీయులను అమృత్‌సర్‌కు తిప్పి పంపించారు. అయితే మరో 18 వేల మంది భారతీయులను అక్రమవలసదారులుగా గుర్తించినట్టు అమెరికా మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.

సాయికుమార్ రెడ్డి పాస్‌పోర్ట్ సీజ్ కావటం, దోషుల్లా సంకెళ్లేసి బలవంతంగా భారత్‌కు తిప్పి పంపిస్తున్న సంఘటనలు ప్రసారమవుతుండటంతో.. తనను కూడా అలాగే పంపించేస్తారేమోనన్న భయంతో.. సాయికుమార్ ఆత్మహత్యకు పాల్పడినట్టు స్నేహితులు చెబుతున్నారు. అయితే.. సాయికుమార్ రెడ్డి ఎక్కడి వాస్తవ్యుడు, ఆయన కుటుంబ వివరాలేంటీ..? అన్న వివరాలు తెలియాల్సింది. సాయికుమార్ రెడ్డి ఫోన్ లాక్ చేసి ఉండటంతో.. వ్యకిగత సమాచారం తెలియడం లేదని స్నేహితులు చెబుతున్నారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక.. తెలుగు విద్యార్థులకు కష్టాలు మొదలయ్యాయి. లక్షలకు లక్షలు ఖర్చు పెట్టుకుని, ఎడ్యుకేషన్ లోన్లు తీసుకుని కష్టపడి అమెరికా వెళ్తే.. అక్కడ ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు వారిని భయాందోళనకు గురిచేస్తున్నాయి. పార్ట్‌టైమ్ జాబ్స్ లేక.. ఎప్పుడు ఎవరిని తిప్పి పంపిస్తారో తెలియక.. తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.

## ఫిబ్రవరి 21 వరకు ఆ మార్గంలో 30 రైళ్లు రద్దు

సికింద్రాబాద్ నుంచి నడిచి పలు రైళ్లను రద్దుచేసినట్టు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. 30 రైళ్లు రద్దుచేశామని, మరికొన్నింటిని వేరే మార్గంలో మళ్లించినట్టు పేర్కొంది. విజయవాడ ఈ మార్గంలోని నాన్- ఇంటర్‌లాకింగ్ పనుల జరుగుతున్న నేపథ్యంలో ఈ రైళ్లు అందుబాటులో ఉండవని తెలిపింది. మరికొన్ని ఆలస్యంగా నడుస్తాయని వివరించింది. ఈ విషయాన్ని ప్రయాణికులు గమనించాలని అధికారులు తెలిపారు. ఫిబ్రవరి 10 నుంచి 11 రోజుల పాటు కొన్ని రైళ్లు రద్దయ్యాయి.

విజయవాడ- సికింద్రాబాద్ మార్గంలో ఫిబ్రవరి 10 నుంచి 21 వరకు పలు రైళ్లను రద్దుచేసినట్టు దక్షిణ మధ్య రైల్వే గురువారం ప్రకటించింది. ఈ మార్గంలోని ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద నాన్- ఇంటర్‌లాకింగ్ పనుల జరుగుతున్న నేపథ్యంలో ఆయా తేదీల్లో వివిధ రైళ్లను రద్దు చేస్తున్నట్లు సీపీఆర్వో ఏ.శ్రీధర్ వెల్లడించారు. మరికొన్ని ఆలస్యంగా నడుస్తాయని చెప్పారు. కాజీపేట-డోర్నకల్, డోర్నకల్-విజయవాడ, భద్రాచలంరోడ్డు-విజయవాడ ప్యాసింజర్ రైలు ఫిబ్రవరి 20 వరకు రద్దయినట్టు తెలిపారు. అలాగే, సికింద్రాబాద్ నుంచి గుంటూరు మధ్య గోల్కొండ, సికింద్రాబాద్- విజయవాడ శాతవాహన, సికింద్రాబాద్- కాగజ్‌నగర్ భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ సహా పలు ఎక్స్‌ప్రెస్‌లు వారం నుంచి 11 రోజుల పాటు రద్దయ్యాయి.

ఫిబ్రవరి 10 నుంచి 21 వరకు ఇవి ప్రయాణికులకు అందుబాటులో ఉండవని చెప్పారు. మరో 9 రైళ్లను దారి మళ్లించనున్నట్టు సీపీఆర్వో తెలిపారు.

అలాగే, సికింద్రాబాద్- విశాఖపట్నం మధ్య వందేభారత్ సహా నాలుగు రైళ్లు షెడ్యూల్‌లో మార్పులు చేశారు. ఇవి 60-90 నిమిషాల ఆలస్యంగా బయల్దేరనున్నాయి. ఫిబ్రవరి 11 నుంచి 21 వరకు సికింద్రాబాద్-గుంటూరు (17201/17202) గోల్కొండ ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్ (17233/ 17234) భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ ఫిబ్రవరి 10 నుంచి 21 వరకు ఫిబ్రవరి 10, 11, 15, 18, 19, 20 తేదీల్లో , గుంటూరు- సికింద్రాబాద్ (12705/12706) ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్, ఫిబ్రవరి 11, 14, 16, 18, 19, 20 తేదీల్లో విజయవాడ-సికింద్రాబాద్ (12713/12714) శాతవాహన ఎక్స్‌ప్రెస్ రద్దయ్యాయి. ముంబయి- విశాఖపట్నం ఎల్టీటీ ఎక్స్‌ప్రెస్ (18519/18520) ఫిబ్రవరి 10, 12, 20, 22 తేదీల్లో రద్దయినట్టు రైల్వే వెల్లడించింది. అలాగే, సికింద్రాబాద్-విశాఖపట్నం (20834) వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రెండు రోజులు అంటే ఫిబ్రవరి 19, 20 తేదీల్లో 75 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరుతుంది.

ఫిబ్రవరి 9, 11, 14, 18, 19 తేదీల్లో ఆదిలాబాద్-తిరుపతి (17406) కృష్ణా ఎక్స్‌ప్రెస్ గంటన్నర ఆలస్యంగా బయల్దేరుతుందని దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. హైదరాబాద్-షాలీమార్, ముంబయి- భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్, నిజాముద్దీన్- కన్యాకుమారీ, నిజాముద్దీన్-త్రివేంద్రం, షోలాపూర్-తిరుపతి, ఔరంగాబాద్- తిరుపతి ఎక్స్‌ప్రెస్ సహా పలు రైళ్లను దారి మళ్లించినట్టు తెలిపింది.

# సుప్రీంకోర్టు లాయర్‌కు హైడ్రా రంగనాథ్ వార్నింగ్

హైదరాబాద్‌లో హైడ్రా యాక్షన్‌లోకి దిగి దూసుకు పోతోంది. ప్రజల నుంచి వెల్లువెత్తుతున్న ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుని.. సమస్య ఎక్కడుంటే అక్కడ టెంట్ వేసుకుని మరీ పరిష్కరిస్తోంది. ఇందులో భాగంగానే.. శుక్రవారం (ఫిబ్రవరి 07న) రోజున అమీన్‌పూర్ మున్సిపాలిటీలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. అక్కడి ప్లాట్ల యజమానుల ఫిర్యాదు మేరకు అక్కడికి వచ్చిన రంగనాథ్‌కు, సుప్రీంకోర్టు న్యాయవాది ముఖీంకు మధ్య సీరియస్ డిస్కషన్ జరిగింది.

హైదరాబాద్ పరిధిలోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించటమే లక్ష్యంగా ఏర్పాటైన హైడ్రా.. మొదట్లో కాస్త వ్యతిరేకత వల్ల విమర్శలు ఎదుర్కొన్నా.. ఇప్పుడు ప్రజల మద్దతుతో దూసుకుపోతోంది. ఈ క్రమంలోనే.. నగరం నలువైపుల నుంచి బాధితులు పెద్ద ఎత్తున హైడ్రా కార్యాలయాన్ని ఆశ్రయిస్తున్నారు. హైడ్రా కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదులను కమిషనర్ రంగనాథ్ ఆధ్వర్యంలో అధికారులు త్వరితగతిన పరిష్కరిస్తున్నారు. ఈ క్రమంలోనే.. హైడ్రాకు వచ్చిన ఫిర్యాదుల మేరకు.. శుక్రవారం (ఫిబ్రవరి 07న)



రోజున అమీన్‌పూర్ మున్సిపాలిటీలో రంగనాథ్ పర్యటించారు.

మున్సిపాలిటీలోని ఐలాపూర్ రాజగోపాల్‌నగర్, చక్రపురి కాలనీ అసోసియేషన్ సభ్యులతో రంగనాథ్ సమావేశమయ్యారు. ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితుల ఫిర్యాదు మేరకు ప్లాట్ల వద్దకు వచ్చి బాధితులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి ప్లాట్ల ఫిజికల్ పొజిషన్ పరిశీలించి.. వారి సమస్యను కులంకషంగా అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపుతానని బాధితులకు భరోసా ఇచ్చారు. అయితే.. ఈ క్రమంలో ఐలాపూర్ గ్రామవాసి, సుప్రీంకోర్టు న్యాయవాది ముఖీం, హైడ్రా కమిషనర్ రంగనాథ్ మధ్య సీరియస్ డిస్కషన్ జరిగింది. బాధితుల సమస్యలు వింటున్న సమయంలో సుప్రీకోర్టు న్యాయవాది ముఖీం జోక్యం చేసుకున్నారు. కోర్టు పరిధిలో ఉన్న దాన్ని చూసేందుకు ఎందుకు వచ్చారని కమిషనర్‌ను ముఖీం ప్రశ్నించారు. ఈ క్రమంలోనే.. ప్లాట్లకు సంబంధించిన పలు ఆధారాలు కమిషనర్ రంగనాథ్‌కు చూపిస్తూ.. "మీరు తెలుగు చదువుతరు కదా.." అని ముఖీం అడిగారు. దానికి స్పందించిన రంగనాథ్.. "నేను తెలుగు చదువుతా అన్ని చదువుతా కానీ.. మీరు చెప్పేది చెప్పండి. ఎక్కువ మాట్లాడకుండా చెప్పాల్సింది చెప్పండి. ఓవర్ యాక్షన్ చేయకండి. మీరు ఓవరాక్షన్ చేశారనుకోండి అనవసరంగా ఇబ్బందులు పడతారు." అంటూ సీరియస్ అయ్యారు. హైడ్రా అనేది ఒక వ్యవస్థ అని.. అది ప్రజల ఆస్తులను కాపాడేందుకు, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే పని చేస్తుందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. న్యాయస్థానాలను, చట్టాలను ఎలా గౌరవించాలో తమకు తెలుసన్నారు. చట్టాలను, అందులోని లోతును, గూడార్థాలను అర్థం చేసుకునే తాము పని చేస్తున్నామని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. లాయర్‌కు రంగనాథ్ ఇచ్చిన వార్నింగ్‌తో అక్కడున్న స్థానికులు చప్పట్లతో తమ మద్దతు ప్రకటించారు.

# హైదరాబాద్-విజయవాడ మధ్య ఈవీ బస్సులు..

తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ బస్సులను ప్రోత్సహిస్తోందన్నారు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. హైదరాబాద్ - విజయవాడ మధ్య ఈవీ బస్సులను ఈటీవో మోటార్స్‌తో కలిసి ఫ్లిక్స్ బస్సు ఇండియా అందుబాటులోకి తీసుకొచ్చింది. మంత్రి ఆ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. మూడు, నాలుగు వారాల తర్వాత హైదరాబాద్ - విజయవాడ మధ్య ఈవీ బస్సులు నడుస్తాయన్నారు. నాలుగు వారాల పాటు మధ్య రూ.99లకే ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. హైదరాబాద్-విజయవాడ మధ్య ఫ్లిక్స్ ఈవీ బస్సుల్ని తెలంగాణ రవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈటీవో మోటార్స్‌తో కలిసి ఫ్లిక్స్ బస్ ఇండియా ఈ బస్సుల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. హైదరాబాద్ బేగంపేటలోని ఐటీసీ కాకతీయ హోటల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జెండా ఊపి ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ఈవీ (విద్యుత్ వాహనాలు)లను ప్రోత్సహిస్తోందన్నారు మంత్రి ప్రభాకర్. ప్రతి వాహనం ఈవీ ఉండాలనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన అన్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రవాణా వ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి కొన్ని




నిర్ణయాలు తీసుకున్నారని.. ఈ మేరకు రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల వాడకం పెంచడం కోసం కొత్త విధానాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. 'రాష్ట్రంలో ఈవీ పాలసీ ప్రకారం, రోడ్డు టాక్స్, రిజిస్ట్రేషన్ టాక్స్‌ను 2026 డిసెంబర్ 31 వరకు మినహాయింపు ఇచ్చాము.. ఈ విధానం వల్ల కాలుష్యాన్ని తగ్గించడం, నగరంలో వాయు కాలుష్యాన్ని నియంత్రించడం సాధ్యమవుతుంది. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లుగా.. నగరంలోని ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చాలని.. ఇతర వాహనాలను కూడా ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చడంలో ప్రభుత్వం సహకారం అందిస్తుంది' అన్నారు మంత్రి.

'ఈటో మోటార్స్ ఫ్లిక్స్ బస్ ఎలక్ట్రిక్ బస్సును మొదటిసారి తెలంగాణలో ప్రారంభించడం రాష్ట్రంలో పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకుంటున్న కొత్త చర్యలు చూపిస్తాయి. రవాణా శాఖకి సంబంధించిన అన్ని నిబంధనలను పాటించాలి.. ఈవీ బస్సుల వినియోగం పెరిగితే, భవిష్యత్తులో మరిన్ని రకాల ఈవీ బస్సులు ప్రవేశపెట్టాలి' అన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్.

హైదరాబాద్-విజయవాడ మధ్య ఈవీ బస్సులు మూడు, నాలుగు వారాల తర్వాత నడుస్తాయని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఆ తర్వాత విజయవాడ-విశాఖపట్నం మధ్య కూడా తమ బస్సుల్ని ప్రారంభిస్తామని తెలిపారు. అంతేకాదు సేవలు ప్రారంభమైన తర్వాత నాలుగు వారాల పాటు రూ.99తో హైదరాబాద్ నుంచి విజయవాడకు ప్రయాణించే వెసులుబాటు కల్పిస్తున్నట్లు ప్రకటించారు. కేవలం ఐదు గంటల్లో బస్సులు గమ్యానికి చేరుకుంటాయని.. అన్ని ప్రభుత్వ పథకాలు తమ బస్సుల్లోనూ వర్తిస్తాయని కూడా చెప్పారు. ఈ బస్సుల్లో 49మంది ప్రయాణించే సదుపాయం ఉందని.. రాబోయే రోజుల్లో స్లీపర్ కోచ్‌లతో బస్సులను అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు.

## కుక్కలతో ఆడుకున్న చిన్నారికి వైరస్...

తమ బిడ్డకు జ్వరం వచ్చి.. ఆ తర్వాత అలర్జీ రావడంతో స్థానికంగా ఉండే హాస్పిటలకు పేరెంట్స్ తీసుకెళ్లి చూపించారు. అక్కడ వైద్యులు ఆ పాపకు పలు పరీక్షలు చేయగా.. ఆ వ్యాధి ఏంటో తెలియరాలేదు. దీంతో పెద్దా సుపత్రికి తీసుకెళ్లి చూపించాలని సూచించారు. అక్కడ నుంచి భాగ్యనగరంలోని ఓ పిల్లలు ఆసుపత్రికి తీసుకెళ్లడంతో ఆ చిన్నారికి వచ్చిన జబ్బు ఏంటో తేలింది. ఇలాంటి వైరస్ పెంపు జంతువుల ద్వారా సంక్రమిస్తుంది.

రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో ఓ నాలుగేళ్ల చిన్నారికి జ్వరం, ఒళ్లంతా దద్దుర్లు రావడంతో తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులకు ఆ పాపకు వచ్చిన వ్యాధి ఏంటో అంతుచిక్కలేదు. దీంతో చిన్నారిని హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నిర్వహించిన పరీక్షల్లో ఆ పాపకు అరుదైన వైరస్ సోకినట్టు నిర్ధారించారు. కుక్కలు, పశువుల వంటి జంతువుల ద్వారా సంక్రమించే బ్రూసెల్లోసిస్ అనే బ్యాక్టీరియా వ్యాధిగా ధ్రువీకరించారు. వివరాల్లోకి వెళ్తే.. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కనగర్తికి చెందిన చేపూరి శ్రీమేధ (4) అనే చిన్నారి నాలుగు రోజుల కిందట అనారోగ్యానికి గురైంది. జ్వరం, అలర్జీ రావడంతో తల్లిదండ్రులు సిరిసిల్లలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించారు.

ఆసుపత్రిలో వైద్యులు ఎన్ని పరీక్షలు చేసినా ఆ పాపకు వ్యాధి నిర్ధారణ కాలేదు. ఈ నేపథ్యంలో చిన్నారిని హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షలు చేసిన వైద్యులు 'బ్రూసెల్లోసిస్ ఎటిపికల్' అనే బ్యాక్టీరియా సోకిందని తేల్చారు. ఇది సామాన్యంగా కుక్కలకు వచ్చే వైరస్ అని వెల్లడించారు. ఈ వైరస్ వచ్చిన కుక్కల మధ్య చిన్నారి ఆడుకోవడంతో ఆమెకు సోకి ఉంటుందని వైద్యులు పేర్కొన్నారు. ఇది బ్రూసెల్లా జాతికి చెందిన బ్యాక్టీరియా ద్వారా వ్యాప్తి చెందుతుంది. పశువులు, పందులు, మేకలు, గొర్రెలు, కుక్కలు వంటి జంతువుల ద్వారా మానవులు కూడా ఈ వ్యాధిని సంక్రమిస్తుంది. ఈ వ్యాధి బారినపడ్డ ఆవులు, గేదెల పాలను పాశ్చరైజ్ చేయకుండా తాగడం, పాశ్చరైజ్ చేయని పాల ఉత్పత్తులను తీసుకోవడం, సరిగ్గా ఉడికించని మాంసం తినడం వల్ల కూడా సోకుతు ంది. సాధారణంగా దీని లక్షణాలు జ్వరం, కీళ్ల నొప్పులు, చెమటలు పట్టం, చర్మంపై దద్దుర్లు వంటివి ఉంటాయి. వ్యాధి నిర్ధారణకు రక్తం లేదా ఎముక మజ్జ పరీక్ష, బ్యాక్టీరియా ప్రతిరోధకాల పరీక్ష ద్వారా గుర్తిస్తారు. దీనికి ప్రత్యేక చికిత్సా విధానం అందుబా టులో లేదు. రెండు లేదా అంతకంటే ఎక్కువ రకాల యాంటీబయాటిక్స్ కలిపి కనీసం ఆరు నుంచి ఎనిమిది వారాలు చికిత్స చేస్తారు.

# హైదరాబాద్ వైద్యులు అద్భుతం.. పురుషాంగం పునఃసృష్టి

చిన్న వయస్సులోనే పురుషాంగం కోల్పోయిన ఓ యువకుడికి దానిని పూర్తిగా పునర్నిర్మించి వైద్యులు కొత్త జీవితాన్ని ఇచ్చారు. ఈ తరహా సర్జరీని తెలంగాణాలో మొదటిసారి నిర్వహించిన ఘనత ఆ వైద్యులు దక్కించుకున్నారు. ఓ 19 ఏళ్ల యువకుడికి నాలుగేళ్ల వయసులో సున్తీ జరిగింది. ఆ తర్వాత పురుషాంగానికి ఇన్ఫెక్షన్ సోకింది. దీంతో వైద్యులు దానిని తొలగించి.. మూత్ర విసర్జనకు ఏర్పాట్లు చేశారు. కానీ, 18 ఏళ్ల వయసు వచ్చేసరికి ఇబ్బందులు ఎదురయ్యాయి.

చిన్నతనంలో జరిగిన సున్తీ కారణంగా ఇన్‌ఫెక్షన్ సోకడంతో పురుషాంగాన్ని కోల్పోయిన ఓ విదేశీ యువకుడికి హైదరాబాద్ వైద్యులు కొత్త జీవితాన్ని ఇచ్చారు. అరుదైన శస్త్రచికిత్స ద్వారా అతడికి పురుషాంగాన్ని మెడికవర్ ఆసుపత్రి వైద్య నిపుణులు పునరుద్ధరించారు. తొలుత అతడి తొడ, పొట్ట ప్రాంతంలోని రక్తనాళాలు, మోచేతి వద్ద కండరాన్ని సేకరించి ప్రయోగశాలలో పురుషాంగాన్ని సృష్టించారు. అనంతర దానిని సర్జరీ ద్వారా యువకుడికి అమర్చి, అంగస్తంభన కోసం పినైల్ ఇంప్లాంట్ ఏర్పాటు చేశారు. ఏడాదిన్నర కిందట జరిగిన సర్జరీతో యువకుడు పూర్తిగా కోలుకున్నట్టు తెలిపారు.

మాదాపూర్‌లోని మెడికవర్ ఆసుపత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ రవికుమార్, పాస్టిక్ సర్జర్ డాక్టర్ దాసరి మధు వినయ్ కుమార్‌లు ఈ వివరాలను మీడియాకు గురువారం వెల్లడించారు. ఏడాదిన్నర కిందట జరిగిన శస్త్రచికిత్సతో యువకుడు పూర్తిగా కోలుకున్నాడని తెలిపారు. తాజాగా, అంగ స్తంభన కోసం పినైల్ ఇంప్లాంట్ ఏర్పాటుచేశామని చెప్పారు. రెండు దశల్లో జరిగిన ఈ చికిత్స విజయవంతమైందని వారు పేర్కొన్నారు.



సోమాలియాకు చెందిన 20 ఏళ్ల యువకుడికి నాలుగేళ్ల వయసులో సున్తీ జరిగిందని అన్నారు. ఆ సమయంలో ఇన్‌ఫెక్షన్ సోకడంతో అతడికి పురుషాంగాన్ని తొలగించి, వృషణాల కింద నుంచి మూత్రం వెళ్లేలా మార్గం ఏర్పాటుచేశారని చెప్పారు.

కానీ, అతడికి 18 ఏళ్లు వచ్చే నాటికి మూత్ర విసర్జనలో ఇబ్బందులు తలెత్తడంతో బాధితుడు మెడికవర్ ఆసుపత్రిని సంప్రదించాడు. దీంతో అక్కడి వైద్యులు తొలుత మూత్ర విసర్జన సాఫీగా జరిగేలా సర్జరీ చేసి.. ఉపశమనం కలిగించారు. తర్వాత పురుషాంగాన్ని పునఃసృష్టించి అతడికి అమర్చాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా మైక్రోవాస్క్యులర్ సర్జరీ ద్వారా రేడియల్ ఆర్టెరీ ఫోర్‌ఆర్మ్ ఫ్లాప్ విధానంలో తొలుత యువకుడి ముంజేయి వద్ద పురుషాంగాన్ని రూపొందించారు. అనంతరం రక్తనాళాలతో దానికి అనుసంధానం చేశారు.

తమ ప్రయోగం ఫలించడంతో ఏడాదిన్నర కిందట శస్త్రచికిత్స ద్వారా వృషణాల పైభాగంలో దానిని అతికించారు. పురుషాంగం నుంచి మూత్రవిసర్జన జరిగేలా గొట్టాన్ని అమర్చి... మూత్రాశయానికి అనుసంధానం చేశారు. ఏడాదిన్నర తర్వాత బాధితుడు స్పర్శ పొందడంతో అంగస్తంభన కోసం తాజాగా పిలైన్ ఇంప్లాంట్‌ను అమర్చినట్టు వైద్యులు వివరించారు. యువకుడు పెళ్లి చేసుకుని హాయిగా సంసార జీవితం గడపవచ్చని భరోసా ఇచ్చారు. అయితే, గతంలో ఇన్‌ఫెక్షన్ కారణంగా వీర్యగ్రంథి దెబ్బతినడం వల్ల వీర్య మాత్రం ఉత్పత్తి జరగదని వెల్లడించారు. ఇలాంటి అరుదైన శస్త్రచికిత్స తెలంగాణలో జరగం ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు. కాగా, పురుషాంగాన్ని తిరిగి పొందటంతో యువకుడి ఆనందానికి అంతులేకుండా పోయింది. కొన్నేళ్లుగా తాను చాలా బాధతో కాలం వెళ్లదీశానని తెలిపాడు. అరుదైన ఈ సర్జరీ వల్ల తన గుర్తింపుతో సాధారణ జీవితాన్ని గడిపే అవకాశం తిరిగి పొందానని చెప్పాడు.

# 42 ఏళ్ల తర్వాత కాళేశ్వర ముక్తేశ్వరుడికి మహా కుంభాభిషేకం

దక్షిణ కాశీగా గుర్తింపు పొందిన కాళేశ్వరం ఆలయంలో 42 ఏళ్ల తర్వాత మహా కుంభాభిషేకం జరుగుతోంది. ఈ క్రతువును చివరిసారిగా 1984లో జరిపించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ సంప్రోక్షణ జరగలేదు. నాలుగు దశాబ్దాల అనంతరం ఈ వేడుక జరగడంతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. శృంగేరి పీఠాధిపతుల మార్గదర్శకంలో తుని తపోవనం పీఠం ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తోంది. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని భావిస్తున్నారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాళేశ్వరం ముక్తేశ్వర స్వామికి 42 ఏళ్ల తర్వాత మహాకుంభాభిషేకం జరుగుతోంది. మూడు రోజుల పాటు జరిగే ఈ క్రతువు.. శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. ఈ మహా ఘట్టం కోసం దేవాదాయ, ఇతర శాఖల అధికారులు భారీ ఎత్తున ఏర్పాట్లను ఘనంగా చేశారు. 1982లో చివరిసారిగా కాళేశ్వరుడి కుంభాభిషేకం నిర్వహించారు. నాటి శృంగేరి పీఠాధిపతులు



జగద్గురు శంకరాచార్యుల ఆధ్వర్యంలో క్రతువును జరిపించారు. ప్రస్తుతం 42 ఏళ్లకు మహాఘట్టం జరుగుతోంది. ఇప్పుడు కూడా శృంగేరి పీఠాధిపతుల ఆశీస్సులతో జరగడం విశేషం.

ఆంధ్రప్రదేశ్‌లోని తుని తపోవన ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీస్వామి, ఆయన శిష్య బృందం ఆదివారం ఉదయం 10.42 గంటలకు పలు ఆలయాలు, రాజగోపురాలకు సంప్రోక్షణ చేయనున్నారు. ఆలయ గోపురం పైభాగానికి వెళ్లి విశేష పూజలు నిర్వహించేందుకు దేవాదాయ శాఖ కర్రలతో కూడిన పరంజా, మెట్ల నిర్మాణాలు చేపట్టింది. మాఘ శుద్ధ దశమి నుంచి మాఘ శుద్ధ ద్వాదశి వరకు మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. చివరి రోజున ప్రాత:కాల పూజ, రుద్ర హోమం, బలి ప్రదానం, మహా పూర్ణాహుతి ఉంటుంది. అనంతరం ఉదయం10. 42 గంటలకు మహా కుంభాభిషేకం, 11 గంటలకు పీఠాధిపతులచే అనుగ్రహ భాషణం, బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రితో ప్రవచనాలు, కలశాల వితరణ, మహా నివేదన ఉంటాయి.

ప్రారంభ వేడుకగా ఆలయ అర్చకులు మంగళ వాయిద్యాల నడుమ వేద మంత్రోచ్చారణలతో త్రివేణి సంగమ గోదావరికి చేరుకుని.. అక్కడ ఐదు కలశాలతో జలాలు సేకరించి తీసుకొచ్చారు. అనంతరం గోపూజ, గణపతి పూజలతో మహోత్సవ కార్యక్రమాలు మొదలయ్యాయి. రుత్విజులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ 1,108 కలశాలకు పూజలు చేశారు. అటు, కుంభాభిషేకం మహోత్సవాల కోసం కాళేశ్వంర వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. గోదావరి నది వద్ద గజ ఈతగాళ్లను ఉంచారు. ఇక, మహిళలు బట్టలు మార్చుకునేందుకు తాత్కాలిక గదులను ఏర్పాటు చేశారు. భక్తులకు తాగునీరు అందించడానికి చర్యలు తీసుకున్నారు.

ప్రారంభ వేడుకగా ఆలయ అర్చకులు మంగళ వాయిద్యాల నడుమ వేద మంత్రోచ్చారణలతో త్రివేణి సంగమ గోదావరికి చేరుకుని.. అక్కడ ఐదు కలశాలతో జలాలు సేకరించి తీసుకొచ్చారు. అనంతరం గోపూజ, గణపతి పూజలతో మహో త్సవ కార్యక్రమాలు మొదలయ్యాయి. రుత్విజులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ 1,108 కలశాలకు పూజలు చేశారు.






# ట్రైలర్స్‌తో దూసుకుపోతున్న తమ్ముడు

టాలీవుడ్‌స్టార్ హీరో నితిన్ 'తమ్ముడు' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. చివరిగా రాబిన్ హుడ్‌తో ప్రేక్షకులని పలకరించగా, ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. దీంతో ఇప్పుడు దర్శకుడు వేణు శ్రీరామ్ దర్శకత్వంలో ఎమోషనల్ యాక్షన్ డ్రామాగా తమ్ముడు సినిమా చేశారు. ఇది జూలై 4న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్ స్పీడ్ పెంచారు. ఇంటర్వ్యూలు, ప్రీ రిలీజ్ ఈవెంట్స్ ఇలా సినిమాపై ఆసక్తిని కలిగించే ప్రయత్న చేశారు. మరో రెండు రోజులలో తమ్ముడు చిత్రం విడుదల కానుండగా, చిత్ర బృందం రిలీజ్ ట్రైలర్ కొద్ది సేపటి క్రితం విడుదల చేసింది. నేను పుట్టినప్పుడే మా అమ్మ చనిపోయింది.. అనే డైలాగ్‌తో ట్రైలర్ మొదలైంది.నాకు అమ్మ అయిన నాన్న అయిన అన్నీ మా అక్కే అనే డైలాగ్ ఈ మూవీ సిస్టర్ సెంటిమెంట్‌తో రూపొందుతుంది అని తెలియజేస్తుంది. ట్రైలర్ ఎమోషన్స్, యాక్షన్ తో నిండిపోయింది. మూవీపై భారీ అంచనాలే పెంచింది. ఈ చిత్రం నితిన్‌కి తప్పక మంచి హిట్ ఇస్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇందులో సప్తమి గౌడ, వర్ష బొల్లమ్మ, స్వాశిక కథానాయికలుగా నటిస్తున్నారు. చిత్రంలో నితిన్ కి అక్కగా ఒకప్పటి హీరోయిన్ లయ నటిస్తుండగా, ఈ చిత్రంతోనే రీ ఎంట్రీ ఇస్తుంది. మూవీకి సంబంధించిన విడుదలైన టీజర్, పాటలు, ట్రైలర్ లకు మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు ఈ ట్రైలర్ కూడా ఆకట్టుకుంది. అయితే పవన్‌కు వీరాభిమాని అయిన నితిన్ ఇదే టైటిల్‌తో సినిమా చేశారు. సినిమా టైటిల్ ఒక్కటే అయినప్పటికీ స్టోరీలు మాత్రమ వేర్వేరుగా ఉండనున్నాయి. అయితే ఈ సినిమా టైటిల్ వాడడం పట్ల తాను సంతోషంగా లేనని నితిన్ రీసెంట్‌గా పాల్గొన్న ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ కథకు ఆ టైటిల్ మాత్రమే న్యాయం చేస్తుందని ప్రొడ్యూసర్ దిల్ రాజు, డైరెక్టర్ వేణు శ్రీరామ్ భావించి పట్టుబట్టి మరీ తనను ఒప్పించినట్టు నితిన్ చెప్పుకొచ్చారు.

## రానా దగ్గుబాటి మరో కొత్త తరహా చిత్రం



గ్రామీణ నేపథ్యంలో కొత్తపల్లిలో ఒకప్పుడు ప్రస్తుతం వైవిధ్యమైన కథలతో ప్రయోగాలు చేస్తున్న రానా దగ్గుబాటి మరో కొత్త తరహా చిత్రానికి శ్రీకారం చుట్టారు. ఈ సినిమా పేరే ఆసక్తికరంగా 'కొత్తపల్లిలో ఒకప్పుడు' అని పెట్టారు. గ్రామీణ నేపథ్యం తో సాగే ఈ భావోద్వేగ కథ వెనక సున్నితమైన సామాజిక సందేశం కూడా ఉంది. ఈ చిత్రానికి ప్రవీణ పరుచూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఇదివరకే 'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' వంటి చిన్న సినిమాలతో పెద్ద సెన్సిబుల్ హిట్స్ అందించిన ప్రవీణ, ఈసారి మరింత లోతైన కథతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ కథలో గ్రామీణ యువకుడు తన జీవితంలో ఎదురైన ఓ అనూహ్య సంఘటన, తరువాత ఎదుర్కొన్న ప్రయాణాన్ని చూపించ నుంది. మారుతున్న సమాజంలో గ్రామీణ సంస్కృతి, విలువలు, సంబంధాలు ఎలా మాయమవుతున్నాయనే విషయాన్ని ఈ చిత్రం లోతుగా చూపనుంది. కాగా ఈ మూవీలో రానా, పూర్తి గ్రామీణ గెటప్‌లో కనిపించనున్నాడు. ఇప్పటి వరకు చూడని ఓ మెలోడ్రామా టిక్, ఎమోషనల్ కోణంలో రానా నటనను ఈ సినిమాలో చూడబోతున్నాం. మేకర్స్ చెబుతున్న దానివల్ల ఇది రానా కెరీర్‌లో కొత్త మలుపు కావొచ్చని అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాకు లాస్ ఏంజిల్స్‌కి చెందిన అవార్డ్ విన్నింగ్ సినిమాటోగ్రాఫర్ విజువల్స్ అందిస్తుండగా, ఈ 'కొత్తపల్లిలో ఒకప్పుడు' త్వరలోనే థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే టైటిల్ పాయింట్, కాన్సెప్ట్ విషయంలో మంచి బజ్ క్రియేట్ అవ్వగా.

## కీర్తి పారితోషికం ఈక్వేషన్..వాళ్లంతా నోర్మూసేలా!

హీరోలతో సమానంగా పారితోషికాలు హీరోయిన్లకు ఇవ్వాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. ముఖ్యంగా బాలీవుడ్ హీరోయిన్లు కొంత మంది ఈ విషయంలో గట్టిపోరాటమే చేస్తున్నారు. దీపికా పదుకొణే, విద్యా బాలన్, కరీనా కపూర్, అలియాభట్ , కత్రినా కైఫ్ లాంటి భామలు పబ్లిక్ గానే డిమాండ్ చేసారు. హీరోలకు ఏ విషయంలో తక్కువ? మేల్ డామినేటెడ్ ఇండస్ట్రీలో ఇక మార్పులు రావా? ఎందుకు ఈ వివక్ష అనే అంశాన్ని తెరపైకి తెచ్చిన సందర్భాలు కోకొల్లలు.వీళ్లను మించి టైర్ 2 భామలైతే మరింతగా తమ గళాన్ని వినిపించారు. తాజాగా కీర్తి సురేష్ పారితోషికం విషయంలో ఓ కొత్త ఈక్వేషన్ తెరపైకి తెచ్చింది. ఒక హీరో ని చూసి ప్రేక్షకులు థియేటర్ కు ఎలా వస్తారో? అదే స్థాయిలో హీరోయిన్ ని చూసి ప్రేక్షకులు థియేటర్ కు వచ్చినప్పుడు సమాన పారితోషికం అడిగితే బాగుంటుంది? అలాంటి వాళ్లకు కచ్చితంగా డిమాండ్ చేసే అధికారం ఉంటుందని తన అభిప్రాయంగా చెప్పుకొచ్చింది.తన వరకూ పారితోషికం అన్నది లాస్ట్ ఆప్షన్ గా ఉంటుందంది. ముందుగా కథ, అందులో తన పాత్ర ఎలా ఉంటుందో చూస్తాను తప్ప పారితోషికం ఎంత చెల్లిస్తారు? అన్నది ఏనాడు ఆలోచించలేదంది. ఇప్పటి వరకూ కమిట్ అయిన సినిమాల విషయంలో ఇదే రూల్ పాటించానని..భవిష్యత్ లోనూ ఇలాగే ఉంటానని తెలిపింది. మృణాల్ ఠాకూర్ కూడా కీర్తి విధానంలోనే సినిమాలు చేస్తోంది. డబ్బు కంటే చేసే పాత్రకు ప్రాధాన్యత ఇస్తుంది.వీళ్లిద్దరు ఇండస్ట్రీలో రేర్ పీస్ లు. చాలా మంది భామలు పారితోషికం తర్వాత పాత్రల గురించి చర్చిస్తుం టారు. పాత్ర ఎంత గొప్పదైనా నచ్చిన పారితోషికం చెల్లించకపోతే నిర్మొహమాటంగా ఆ ప్రాజెక్ట్ ను వదులు కుంటారు. ఈ విషయంలో నిర్మాతలు కూడా తక్కువేం కాదు. డిమాండ్ ఉన్న వాళ్ల వైపే మొగ్గు చూపడంతో వాళ్లు కొండెక్కి కూర్చుంటారు. ఇండస్ట్రీలో ఈ విధానం మారాలని దిల్ రాజు ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూనే ఉంటారు.

## ఇండియన్ సినిమాను ఉన్నతంగా నిలిపే యత్నం




ప్రత్యేకంగా సిద్ధం అవుతున్న వార్-2 ఇండియన్ సినిమాను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు యష్ రాజ్ ఫిలిమ్స్, బాలీవుడ్ డైరెక్టర్ అయాన్ ముఖర్జీ సిద్ధమవుతున్నారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ , గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ ల కలయికలో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవెయిటెడ్ పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వార్ 2' ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పరచుకుంది. ఇప్పుడు తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. వార్ 2లో యాక్షన్ ఒక్కటే కాదు? ఎనర్జీ పరంగా దుమ్ములేపే డాన్స్ నెంబరు కూడా ఉండబోతోంది. ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో అత్యుత్తమ డ్యాన్సర్లు అని పేరొందిన ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ఇద్దరు కలిసి ఒకే స్క్రీన్‌పై స్టెప్పులేస్తే, అది రొటీన్ సాంగ్ మాదిరిగా కాకుండా డైనమిక్ మ్యూజికల్ ట్రీట్‌గా ఉంటుందని అంటున్నారు. ఇటీవల యష్ రాజ్ స్టూడియోస్‌లో ఈ సాంగ్ కోసం ఇద్దరు హీరోలు రిహార్సల్స్ చేయగా,ఈ రోజు నుంచే షూటింగ్ ప్రారంభమైంది. ఈ డాన్స్ నంబర్‌కి టాప్ కొరియోగ్రాఫర్ నేతృత్వం వహిస్తున్నట్లు తెలుస్తోంది. షూటింగ్ పలు రోజులు కొనసాగనుండగా, ఇందులో హైవోల్టేజ్ ఎనర్జీ, ఇంటెన్స్ స్టెప్స్ ఉండనున్నాయన్న టాక్ ఫిలింనగరంలో హీట్ పెంచుతోంది. వార్ 2ను కేవలం యాక్షన్ థ్రిల్లర్‌గా కాకుండా, అన్ని విభాగాల్లోనూ స్టాండర్డ్స్‌ని పెంచే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్టీఆర్ ? హృతిక్ మధ్య ÷ట్స్ అన్నీ ఏకంగా హాలీవుడ్ స్థాయిలో తెరకెక్కుతుండగా, ఇప్పుడు డ్యాన్స్ ఎలిమెంట్ ఈ సినిమాను మరో లెవెల్‌కి తీసుకెళ్లనుంది. ఇద్దరికి సింగిల్ టేక్ డ్యాన్సర్లు అనే పేరుంది. ఎన్టీఆర్ తన బ్లాస్టింగ్ డ్యాన్స్ మూవ్‌లతో తెలుగులో తిరుగులేని డ్యాన్సర్‌గా గుర్తింపు పొందగా, హృతిక్ రోషన్ బాలీవుడ్‌లో తన స్టైలిష్ స్టెప్స్‌తో ప్రత్యేక గుర్తింపు సంపాదించాడు. అలాంటి స్టార్లను ఒకే పాటలో చూడడం అంటే, అభిమానులకే కాదు , ప్రేక్షకులందరికీ అది జీవితాంతం మరిచిపోలేని విజువల్ ఎక్స్‌పీరియన్స్ అవుతుంది. డ్యాన్స్ సీక్వెన్స్‌తో పాటు పవర్‌ప్యాక్డ్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్న ఈ చిత్రం భారీ అంచనాలతో తెరకెక్కుతోంది.

## పవన్ షూటింగ్ స్పాట్‌లోకి చిరు ప్రత్యక్షం



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక వైపు సినిమాలు, మరోవైపు రాజకీయాలతో బిజీ బిజీగా గడుపు తున్నారు. ప్రస్తుతం పవన్ చేస్తున్న ఈ సినిమాలు ఎప్పుడో విడుదల కావాలి. కాని ఆయన రాజకీయ పనుల వలన డిలే అవుతూ వచ్చాయి. ఇప్పటికే హరి హర వీరమల్లు చిత్ర షూటింగ్ పూర్తి చేయగా,ఈ మూవీని జూలై 24న ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇక పవన్ నటిస్తున్న మరో చిత్రం ఓజీ షూటింగ్ కూడా పూర్తైందని తెలుస్తుంది. సుజీత్ దర్శకత్వంలో యాక్షన్ డ్రామాగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. సెప్టెంబర్‌లో మూవీ రిలీజ్‌కి ప్లాన్ చేశారు. ఇక పవన్ ఖాతాలో ఉన్న మరో చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోస్‌లో చిత్రీకరణ జరుపుకుంటున్నట్టు సమాచారం. పలు కీలక సన్నివేశాలను పవన్ కళ్యాణ్‌తో తెరకెక్కిస్తున్నాడు హరీశ్ శంకర్. అయితే ఈ మూవీ సెట్‌కి మెగాస్టార్ చిరంజీవి రావడంతో సందడి వాతావరణం నెలకొంది. సోమవారం రోజు ఉస్తాద్ భగత్ సింగ్ సెట్‌లో అడుగుపెట్టిన చిరంజీవి చిత్రీకరణను దగ్గరుండి వీక్షించారు. దీనికి సంబంధించిన ఓ ఫొటో బయటకు వచ్చింది. ఇందులో చిరు షూటింగ్ సీన్?ను చూస్తుండగా, పవన్ కళ్యాణ్ పక్కనే ఉండడం మనం చూడవచ్చు. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,